వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 130 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | అక్టోబర్ 2024 | వెల : రూ



## ఫ్యూచర్ సిటీ ప్లాన్ తో
# బీజేపీలో వణుకు!

మోడీ ప్రజలకు చేసిందేం లేదు

- హైదరాబాద్‌లో గాంధీ ఐడియాలజీ సెంటర్ ఏర్పాటు
- పటేల్ విగ్రహంలా బాపూఘాట్‌లో గాంధీ విగ్రహం
- గుజరాత్ కు... తెలంగాణ పోటీ అని కేంద్రం భయపడుతోంది
- అందుకు తెలంగాణకు అన్ని విధాలా సహాయ నిరాకరణ
- నిధులేమో ఉత్తరాది వాళ్లకు... రిక్తహస్తాలేమో దక్షిణాదికి
- దక్షిణాది రాష్ట్రాలపై ఎన్డీయే సర్కార్ వివక్ష
- ఏబీపీ సదరన్ రైజింగ్ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

-హైదరాబాద్

ప్రధాని మోడీ దేశ ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి విమర్శించారు. పార్టీలను చీల్చడం, భావోద్వేగాలతో రాజకీయాలు చేయడం తప్ప ఆయన హయాంలో దేశంలో జరిగిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. భారతదేశంలో ఉత్తర, దక్షిణ భారతదేశాలు అనే విభజన తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని

-మిగతా 3 లో



## నేడు కేబినెట్ భేటీ

- రైతు రుణమాఫీ, రైతు భరోసాపైనే ప్రధాన చర్చ
- సంక్షేమ, అభివృద్ధి పథకాలపై కసరత్తు

హైదరాబాద్

సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం మధ్యాహ్నం జరగనున్న భేటీలో పలు అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు, రుణమాఫీ, రైతుభరోసా విధి విధానాలతో పాటు గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు, ఇప్పటి వరకు తీసుకున్న నిర్ణయాలు, అవినీతి ఆరోపణలపై కొనసాగుతోన్న -మిగతా 3 లో



## మంత్రి కొండా సురేఖకు కోర్టు మొట్టికాయ

- ఇకముందు ఇలాంటి వ్యాఖ్యలు చేయొద్దు
- పరువు నష్టం కేసు విచారణ వచ్చే నెల 21కి వాయిదా

హైదరాబాద్,

మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు మొట్టికాయలు వేసింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన రూ.100 కోట్ల పరువునష్టం కేసులో మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై నాంపల్లి కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సురేఖ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని మండిపడింది. ఓ బాధ్యత కలిగిన మహిళా మంత్రి ఇలాంటి కామెంట్స్ చేయడం ఆశ్చర్యాన్ని కలిగించిదని వ్యాఖ్యానించింది. అలాంటి వ్యాఖ్యలు సమాజంలో చెడు ప్రభావాన్ని చూపుతాయని తెలిపింది. ఆమె వ్యాఖ్యలను మీడియా, సోషల్ మీడియా, యూట్యూబ్, ఫేస్‌బుక్, గూగుల్ ఎ÷-లాట్‌ఫామ్‌ల నుంచి తొలగించాలని ఆదేశించింది.

-మిగతా 2 లో



## సిజెఐగా జస్టిస్ ఖన్నా 11న ప్రమాణం

- ఆరు నెలలపాటు పదవిలో కొనసాగున్న ఖన్నా

న్యూఢిల్లీ,

భారత సుప్రీం తదుపరి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నియామకానికి కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఆమోదం తెలిపింది. ఆయన ఈ నెల 11న బాధ్యతలు చేపడతారు. కేవలంఆరు నెలలు మాతరమే పదవిలో

-మిగతా 3 లో

## సుందరీకరణకు ఓకే...
# ఇళ్ల కూల్చివేతలకు నో

పేదల ఇళ్ల జోలికి వస్తే ఖబర్దార్




- మూసీ సుందరీకరణ పేరుతో స్కామ్
- సుందరీకరణతో డబ్బులు దండుకునే యత్నం
- బిఆర్ఎస్ బాటలోనే రేవంత్ సర్కార్
- రాబర్ట్ వాద్రాకు ప్రాజెక్ట్ కట్టబెట్టే యత్నం
- మూసీ బాధితులకు మద్దతుగా ధర్నాలో బిజెపి నేతల విమర్శలు

హైదరాబాద్,అక్టోబర్25(ఆర్ఎన్ఎ): మూసీ సుందరీకరణకుతాము వ్యతిరేకం కాదని,మూసీ పరివాహకంలో పేదలను తరిమివేయడాన్ని మాత్రమే వ్యతిరేకిస్తున్నామని బిజెపి స్పష్టం చేసింది. పేదలకు అన్యాయం జరగకుండా మూసీ సుందరీకరణ -మిగతా 3లో



## కరెంట్ ఛార్జీలే తెలంగాణ
# ఉద్యమ పునాది

- కాంగ్రెస్ పది నెలల పాలనలో మళ్లీ పాతరోజులు
- ఛార్జీల పెంపు ప్రతిపాదనలను తిరస్కరించండి
- ఇఆర్‌సి బహిరంగ విచారణలో కెటిఆర్ వినతి

రాజన్నసిరిసిల్ల,

కరెంట్ ఛార్జీల పెంపు కారణంగానే తెలంగాణ ఉద్యమం పుట్టిందని కేటీఆర్ గుర్తు చేశారు. ఆనాడు ఛార్జీలు పెంచితేనే కేసీఆర్ ఉద్యమం మొదలుపెట్టారని తెలిపారు. మళ్లీ కాంగ్రెస్

-మిగతా 3 లో

## హైదరాబాద్‌లో
# పోలీస్ కుటుంబాల ఆందోళన



- సచివాలయం ముందు ధర్నాకు యత్నం
- ఏక్ పోలీస్-ఏక్ స్టేట్' విధానాన్ని అమలు చేయాలి
- అడ్డుకుని పంపించేసిన పోలీసులు

హైదరాబాద్,

పోలీస్ కానిస్టేబుల్ భార్యల ముట్టడితో సచివాలయం వద్ద ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. 'ఏక్ పోలీస్ ఏక్ స్టేట్' విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పోలీసు కానిస్టేబుల్ భార్యలు శుక్రవారం నాడు -మిగతా 3 లో

## భారత్‌లో పెట్టుబడులు పెట్టండి

జర్మనీ పారిశ్రామికవేత్తలకు ప్రధాని మోడీ ఆహ్వానం

న్యూఢిల్లీ:


భారత్‌లో పెట్టుబడులు పెట్టాల్సిందిగా జర్మనీ పారిశ్రామికవేత్తలను ప్రధాని మోడీ ఆహ్వానించారు. పెట్టుబడులు పెట్టేందుకు భారత్ కన్నా మెరుగైన ప్రాంతం లేదని చెప్పారు. భారత్ అభివృద్ధి పయనంలో చేతులు కలిపేందుకు ఇది సరైన సమయమని పిలుపునిచ్చారు. జర్మనీ బిజినెస్‌లకు సంబంధించి 18వ ఆసియా-పసిఫిక్ సమావేశంలో



-మిగతా 3 లో

## బీరు బాటిల్‌లో బల్లి అవశేషాలు

### సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వ్యక్తి



**వికారాబాద్,**

పార్టీ చేసుకుందామని పెద్ద ఎత్తున బీర్లు కొనుగోలు చేసిన ఓ వ్యక్తికి చేదు అనుభవం ఎదురైంది. బడ్‌వైజర్ బీరు తాగుదామని ఓపెన్ చేయబోయిన వ్యక్తికి అందులో బల్లి అవశేషాలు కనిపించాయి. దీంతో షాకైన వ్యక్తి.. బాటిల్‌ను ఓపెన్ చేయకుండానే తీసుకెళ్లి తనకు మందు అమ్మిన వైన్ షాపు యజమాని ముందుంచాడు. కానీ తనకేమీ సంబంధం లేదని దబాయించడంతో సదరు వ్యక్తి వీడియో తీసి సోషల్‌మీడియాలో పోస్టు చేశాడు. వికారాబాద్ జిల్లా ధారూర్ మండలం కేరెల్లి గ్రామానికి చెందిన లక్ష్మీకాంత్ రెడ్డి, అనంతయ్య ఇద్దరూ పార్టీ చేసుకోవడానికి రూ.4వేల విలువైన మద్యాన్ని కొనుగోలు చేశారు. మండల కేంద్రంలోని ఓ వైన్ షాపు నుంచి బీర్లతో పాటు వివిధ బ్రాండ్లకు చెందిన మందును తీసుకున్నారు. తీరా పార్టీ చేసుకుందామని బీరు బాటిల్ ఓపెన్ చేయబోతే అందులో ఏదో తేడాగా కనిపించింది. అదేంటని క్షుణ్ణంగా పరిశీలించగా అతని దిమ్మతిరిగిపోయింది. బడ్‌వైజర్ బీరు బాటిల్లో చనిపోయిన బల్లి అవశేషాలు కనిపించాయి. దీంతో ఒక్కసారిగా షాకైన వాళ్లు.. వెంటనే తమకు మందు అమ్మిన వైన్ షాపునకు వెళ్లారు. బీరు బాటిల్‌లో బల్లి ఉందని చూపిస్తే సదరు వైన్ షాపు యజమాని తమకేమీ సంబంధం లేదని దబాయించాడు. కంపెనీ నుంచే అలా వచ్చి ఉంటుంది.. మేమేం చేస్తామంటూ నిర్లక్ష్యంగా సమాధానమిచ్చాడు. దీంతో లక్ష్మీకాంత్ రెడ్డి బీర్ బాటిల్ వీడియో తీసి సోషల్‌మీడియాలో పోస్టు చేశాడు. ఈ పోస్టు ఇప్పుడు వైరల్‌గా మారింది. దీనిపై మందుబాబులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

## ప్రజావాణికి మొత్తం 509 దరఖాస్తులు




**హైదరాబాద్,**

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 509 దరఖాస్తులు అందాయి. మైనారిటీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 200, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 76, విద్యుత్ శాఖ కు సంబంధించి 57, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 35, ప్రవాసీ ప్రజావాణి ద్వారా 5, ఇతర శాఖలకు సంబంధించి 136 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

### తదుపరి విచారణ నవంబర్ 4కు వాయిదా



**హైదరాబాద్**

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పిల్‌ను దాఖలు చేశారు. పార్టీ పర్సన్‌గా వాదనలను కేఏ పాల్ వినిపించారు. కేఏ పాల్ వాదనలు విన్న తర్వాత ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను నవంబర్ 4వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది. తెలంగాణ వ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న హత్యాచారులపై హైకోర్టులో మరో పిల్ దాఖలైంది. ఈ పిల్‌ను కూడా కేఏ పాల్ దాఖలు చేశారు. కేఏ పాల్ వాదనలను వినిపించారు. వాదనలు విన్న అనంతరం తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ నవంబర్ 4వ తేదీకు హైకోర్టు వాయిదా వేసింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తెలంగాణ హైకోర్ట్ విచారణ చేసింది. బీఆర్ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై స్పీకర్ అనర్హత వేటు ప్రకటించాలని కోరుతూ కూకట్?పల్లి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిటిషన్లు వేశారు. ఈ పిటిషన్‌పై న్యాయస్థానం ఈరోజు విచారణ చేసింది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద్ గౌడ్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అనర్హతపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పులున్నా పరిగణలోకి తీసుకోవడంలేదన్నారు. పిటీషనర్ల తరఫు న్యాయవాదులు. దీనిపై ఇవాళ

# బీసీ కులగణనపై కాంగ్రెస్ ఫోకస్

**-రాష్ట్ర విధానంపై అధిష్టాన పెద్దలకు వివరణ**
**- కేసీతో డిప్యూటీ సీఎం, పీసీసీ చీఫ్ భేటీ**
**- వేర్వేరుగా జరిగిన భేటీల్లో రాష్ట్రంలో తాజా పరిస్థితులపై ఆరా**
**- క్యాబినెట్ విస్తరణ, కొత్త కమిటీల్లో అన్ని వర్గాలకు చోటుపై సుదీర్ఘ చర్చ**



**న్యూఢిల్లీ బ్యూరో**

దేశ వ్యాప్తంగా జన గణనలో కుల గణనపై ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు మొదలు పెట్టింది. ఈ దిశలో పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణపై ఫోకస్ చేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలో బీసీ కులగణనపై హైకమాండ్ పెద్దలు దృష్టి సారించారు. ఈ సందర్భంగా శుక్రవారం అన్ని రాష్ట్రాలతో బీసీ కులగణనపై సమావేశం నిర్వహించారు. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆదేశాల నేపథ్యంలో ఈ భేటీ జరిగినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ కలిసి కాంగ్రెస్ నేషనల్ జనరల్ సెక్రెటరీ (సంస్థాగత) కేసీ వేణుగోపాల్‌తో భేటీ కావాల్సి ఉంది. అయితే డిప్యూటీ సీఎం భట్టి ఈ సమావేశానికి హాజరుకాగా మహేశ్ కుమార్ గౌడ్ ఫ్లైట్ రెండు గంటలు ఆలస్యం కావడంతో విడి విడిగా నేతలు భేటీ అయ్యారు. ఈ భేటీల్లో బీసీ కులగణన సర్వే విధివిధానాలు, దశల వారీగా చేపట్టనున్న సర్వేపై ఆరా తీశారు. ఈ నెల 28 నుంచి ఉమ్మడి జిల్లాల్లో చేపట్టబోయే కుల గణన విధానాలను నేతలు అధిష్టానానికి వివరించినట్టు తెలిసింది.

**ప్రజా రంజకంగా పాలన**

తెలంగాణలో కాంగ్రెస్ పాలన ప్రజా రంజకంగా సాగుతోందని కేసీ వేణుగోపాల్‌కు డిప్యూటీ సీఎం భట్టి వివరించారు. శుక్రవారం ఉదయం జరిగిన ఈ భేటీలో బీసీ కులగణన అంశం తర్వాత%ొ% రాష్ట్ర రాజకీయాలపై సుదీర్ఘంగా చర్చించారు. గడిచిన మూడు నెలల పాలనపై రిపోర్ట్‌ను అందించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఈ దిశలో తెరపైకి వచ్చిన హైడ్రా కూల్చివేతలు, మూసీ సుందరీకరణ, మంత్రి వ్యాఖ్యలు, ఇతర తాజా రాజకీయ పరిస్థితులు, సంక్షేమ కార్యక్రమాలు, అభివద్ధిపై కేసీకి భట్టి వివరించారు. అనంతరం అన్ని రాష్ట్రాల నేతలతో జరిగిన బీసీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి పాల్గొన్నట్టు పార్టీ ఏఐసీసీ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం కులగణనకు సర్వం సిద్ధం చేసిందని పార్టీ నేతలకు వివరించారు. కులగణనపై స్పష్టత రాగానే%ొ% ప్రభుత్వం అమలు చేయబోయే స్కీంలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల సాధన, ఇతర అంశాలను డిప్యూటీ సీఎం వివరించారు. దాదాపు కాంగ్రెస్ పది నెలల పాలనపై రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నట్లు వెల్లడించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇతర దేశాల వేదికగా సోషల్ మీడియా ప్రచారాలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. అలాగే జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలకు ఏఐసీసీ స్పెషల్ అబ్జర్వర్‌గా ఉన్న భట్టి ఇటీవల తొలిసారి ఆ రాష్ట్రంలో పర్యటించారు. స్థానిక నేతలతో భేటీ అయి%ొ% అక్కడ పార్టీని విజయ తీరాలకు చేర్చడంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ పర్యటనలో అక్కడ సేకరించిన సమాచారాన్ని కేసీతో భేటీలో వెల్లడించారు. అక్కడి పరిణామాలు, రాజకీయాలు, గెలుపు అవకాశాలు, ప్రచార అస్త్రాలపై కేసీ దష్టికి తీసుకెళ్లారు. అనంతరం పార్టీ ట్రెజరర్ అజరు మాకెన్‌తోనూ భట్టి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ భేటీలోనూ జార?ండ్‌లో పార్టీ గెలుపు అంశాలను చర్చించినట్టు డిప్యూటీ సీఎం ఆఫీస్ వర్గాలు తెలిపాయి.

**నెల పనితీరుపై ప్రోగ్రెస్ కార్డు**

అధిష్టానం పిలుపుతో హస్తినకు చేరిన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ శుక్రవారం సాయంత్రం ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. కేసీ నివాసంలో దాదాపు అరగంటకుపైగా సాగిన ఈ భేటీలో రాష్ట్ర రాజకీయాలపై చర్చించారు. ముందుగా పీసీసీ చీఫ్‌గా తన నెలవారి ప్రోగ్రెస్ కార్డును మహేశ్ కుమార్ గౌడ్ అందించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. హైడ్రా, మూసీ సుందరీకరణ, గ్రూప్ 1 అభ్యర్థుల ఆందోళన పై విపక్షాలు రాద్ధాంతం చేస్తోన్నా%ొ% ఏ విధంగా వాటిని తిప్పి కొడుతున్న విషయాలను అందులో ప్రస్తావించారు. అలాగే సోషల్ మీడియా, ఇతర దారుల్లోని ప్రజల్ని తప్పు దారిపట్టించేలా బీఆర్ఎస్, బీజేపీ చేస్తోన్న ప్రయత్నాలను ఎలా అడ్డుకుం టున్నారో ఆ అంశాలను వివరించారు. ప్రధానంగా తెలంగాణలో చేపట్టబోయే బీసీ కులగణనపై కేసీకి మహేష్ కుమార్ గౌడ్ వివరించారు. అలాగే పీసీసీ కొత్త కమిటీలపై అధిష్టానంతో చర్చించినట్టు తెలిసింది. అన్ని వర్గాలకు అవకాశం ఇస్తూ.. ఏ విధంగా పార్టీని బలోపేతం చేయబోతున్న అంశాలను కేసీ దష్టికి తీసుకెళ్లారు. కాగా మూడో రోజు పర్యటనలో పార్టీ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్, ప్రియాంకా గాంధీని మహేశ్ కుమార్ గౌడ్ కలవనున్నట్టు సమాచారం.

త్వరలో కొత్త కమిటీలు

# దగ్గర పడుతున్న అమెరికా అధ్యక్ష ఎన్నికలు

**-కమలా గెలిస్తే చైనా ఆడేసుకుంటుందున్న ట్రంప్**



**వాషింగ్టన్**

అమెరికా అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్నవేళ అధ్యక్ష అభ్యర్థుల ప్రచారం మరింత జోరందుకుంది. ఓటర్లను ఆకట్టుకోవడం కోసం హామీలతో పాటు పరస్పర విమర్శలతో ప్రచారం అంతకంతకూ వేడెక్కుతోంది. తాజాగా అగ్రరాజ్య ఉపాధ్యక్షురాలు, డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలాహారిస్ పై రిపబ్లికన్ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వ్యక్తిగత విమర్శలకు దిగారు. ఆమె అధికారంలోకి వస్తే చైనా ఆడేసుకుంటుందని ఎద్దేవా చేశారు. ప్రచారంలో భాగంగా ట్రంప్ ఓ రేడియో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా హోస్ట్ మాట్లాడుతూ.. ఒకవేళ కమలాహారిస్ విజయం సాధిస్తే ఆమె చైనా అధినేత షీ జిన్‌పింగ్‌తో చర్చలు జరపాల్సి ఉంటుంది. అప్పుడు ఆమెతో జిన్‌పింగ్ ఎలా వ్యవహరిస్తారని ట్రంప్‌ను ప్రశ్నించారు. దీనికి మాజీ అధ్యక్షుడు బదులిస్తూ.. 'ఓ చిన్న పిల్ల మాదిరిగా ఆమెను చూస్తారని అంటూ వ్యాఖ్యానించారు. ఆమెను చిన్న పిల్లను చేసి చాక్లెట్లను లాగేసినట్లు మనదంతా దోచుకుంటారు. ఏం జరుగుతుందో కూడా ఆమెకు అర్థం కాదు. చెస్‌ను అప్పుడే మొదలుపెట్టిన ఆటగాడితో గ్రాండ్ మాస్టర్ ఆడితే ఎలా ఉంటుందో.. వారిద్దరి చర్చలు కూడా అలాగే ఉంటాయని అంటూ ట్రంప్ ఎద్దేవా చేశారు. ఆమెకు మరో నాలుగేళ్లు అధికారమిస్తే ప్రజల జేబులన్నీ ఖాళీ చేస్తారంటూ దుయ్యబట్టారు. ఈ ఎన్నికల్లో ట్రంప్, హారిస్ మధ్య ఉత్కంఠ పోరు ఉండనున్నట్లు పోల్ సర్వేలు అంచనా వేస్తున్నాయి. ఈ సర్వేల్లో మొన్నటివరకు హారిస్ ఆధిక్యంలో ఉండగా.. తాజాగా ట్రంప్ కాస్త ముందంజలోకి వచ్చారు. వాల్ స్ట్రీట్ జర్నల్ నిర్వహించిన సర్వేలో ట్రంప్‌నకు 47శాతం మద్దతు రాగా.. హారిస్‌కు 45శాతం ఓట్లు పోలయ్యాయి. ఇక, సీఎన్‌బీసీ ఆల్ అమెరికన్ ఎకనమిక్ సర్వేలోనూ ట్రంప్ .. హారిస్ కంటే రెండు పాయింట్ల ఆధిక్యంలో ఉన్నారు. అటు స్వింగ్ రాష్ట్రాల్లోనూ ట్రంప్, హారిస్ మధ్య పోరు పోటాపోటీగా ఉండనున్నట్లు సర్వేలు అంచనా వేస్తున్నాయి.

# ఖాన్ యూనిస్‌లో ఊచకోత

**-ఇజ్రాయిల్ దాడుల్లో ఒకే కుటుంబానికి చెందిన 38మంది బలి**
**-మృతుల్లో 14మంది పిల్లలే**
**- అల్ షాటి శిబిరంపై దాడిలో మరో 20మంది మృతి**
**- లెబనాన్‌లో మరణించిన ముగ్గురు జర్నలిస్టులు**
**- కాల్పుల విరమణకే ప్రాధాన్యత అన్న లెబనాన్ ప్రధాని జాతి నిర్మూలన ఆపండి : బ్లింకెన్‌తో జోర్డాన్ మంత్రి స్పష్టీకరణ**



**గాజా, బీరుట్:**

ఖాన్ యూనిస్ నగరంలో నివాస భవంతులను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ ఆర్మీ జరిపిన దాడుల్లో ఒకే కుటుంబానికి చెందిన 38మంది మరణించారు. వీరిలో 14మంది పిల్లలే వున్నారు. ఆ దాడుల అనంతరం అల్ షాటి శరణార్థ శిబిరంపై కూడా దాడి జరిగింది. ఆ దాడిలో మరో 20మంది మరణించారు. ఉత్తర గాజాలోని జాబాలియా శరణార్థ శిబిరంలో డజనుకు పైగా నివాస భవనాలను ఇజ్రాయిల్ మిలటరీ పేల్చివేసింది. ఈ దాడిని పెద్ద ఊచకోతగా గాజా పౌర రక్షణ దళాలు అభివర్ణిస్తూ, పెద్ద సంఖ్యలో మరణాలు నమోదయ్యే అవకాశం వుందని హెచ్చరించాయి. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో ఇజ్రాయిల్ బలగాలు పెద్ద సంఖ్యలో అరెస్టులకు పాల్పడ్డాయి. పలు ఇళ్లపై దాడులు చేసి, వారి ఆస్తులను ధ్వంసం చేస్తూ 65మందిని అదుపులోకి తీసుకున్నారని స్థానిక వర్గాలు తెలిపాయి. ఒక ఇంటిని తాతాల్కిక మిలటరీ ఔట్‌పోస్టుగా మార్చి అరెస్టు చేసిన వారందరినీ అక్కడకు తరలించి, ఇంటరాగేషన్‌కు దిగినట్లు తెలుస్తోంది. జాతి ప్రక్షాళన చర్యలను ఇజ్రాయిల్ తక్షణమే ఆపాలని జోర్డాన్ డిమాండ్ చేసింది. అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్‌తో భేటీలో జోర్డాన్ విదేశాంగ మంత్రి ఐమెన్ సఫాది స్పష్టం చేశారు.

ఆస్పత్రిపై దాడి : చిక్కుకున్న 150మంది రోగులు

ఉత్తర గాజాలో ఇంకా పనిచేస్తున్న అతి కొద్ది ఆస్పత్రుల్లో కమల్ అద్వాన్ ఒకటి. శుక్రవారం ఆస్పత్రిపై దాడి చేయడంతో లోపల 150మంది రోగులు చిక్కుకుపోయారు. గురువారం మధ్యాహ్నం ఆ ఆస్పత్రిపై ఇజ్రాయిల్ సైన్యం దాడులు జరిపింది. ఆస్పత్రిలోని ఆక్సిజన్ స్టేషన్‌పై దాడి చేసిన ట్యాంకులు దాన్ని పూర్తిగా ధ్వంసం చేశాయి. ఈ దాడి ఫలితంగా అనేకమంది పిల్లలు మరణించారు. సిబ్బంది గాయపడ్డారని ఆస్పత్రి డైరెక్టర్ హుస్సమ్ అబూ సఫియా తెలిపారు. గత 20రోజుల దిగ్బంధనంలో వైద్య సేవలు బాగా దెబ్బతిన్నాయని గాజాలోని పౌర రక్షణ దళాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇదిలావుండగా, ఇజ్రాయిల్ ప్రతినిధి బృందం ఆదివారం దోహా బయలుదేరి వెళ్లనుంది. కాల్పుల విరమణ కోసం మళ్ళీ ప్రయత్నాలు ప్రారంభించనున్నట్లు అమెరికా ప్రకటించిన నేపథ్యంలో దోహాలో అందరూ సమావేశం కానున్నారు. ఇప్పటివరకు గాజాలో 42,847మంది మరణించగా, 1,00,544మంది గాయపడ్డారు.

**ముగ్గురు జర్నలిస్టులు మృతి**

మరోవైపు లెబనాన్‌పై ఇజ్రాయిల్ సాగిస్తున్న దాడుల్లో ముగ్గురు జర్నలిస్టులు మరణించారు. ఈ దాడిని ఇరాన్ తీవ్రంగా ఖండిస్తూ ఇదొక దారుణమైన నేరమని వ్యాఖ్యానించింది.

# ఫ్యూచర్ సిటీ ప్లాన్ తో బీజేపీలో వణుకు!

(మొదటి తరువాయి)

ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారంనాడిక్కడ జరిగిన ఏబీపీ సదరన్ రైజింగ్ సమ్మిట్‌లో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని, ప్రసంగించారు. కాంగ్రెస్ హయాంలో అనేక ప్రాజెక్టులు నిర్మాణమయ్యాయని వివరించారు. దేశంలో కాంగ్రెస్, యూపీఏ హయాంలో అనేక విప్లమాత్మక మార్పులు వచ్చాయని తెలిపారు. గతంలో ఉత్తర భారతదేశం నుంచి ప్రధాని అయితే, దక్షిణ భారతం నుంచి రాష్ట్రపతిని చేసే సంప్రదాయాన్ని కాంగ్రెస్ పాటించిందనీ, ప్రధాని మోడీ ఈ సంప్రదాయాన్ని తుంగలో తొక్కారని విమర్శించారు. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో దక్షిణాది నుంచి పెద్ద ఎత్తున పన్నులు తీసుకుంటున్నారనీ, కానీ తిరిగి ఇస్తున్నది చాలా స్వల్పమని చెప్పారు. కేంద్రానికి దక్షిణాది రాష్ట్రాల నుంచి ఒక రూపాయి పంపిస్తే, కేవలం 40 పైసలు మాత్రమే తిరిగి వెనక్కి వస్తున్నాయన్నారు. ఉత్తరప్రదేశ్ నుంచి పన్నుల ద్వారా కేంద్రానికి రూపాయి వెళ్తే ఏడు రూపాయలు, బీహార్‌కు రూ.6 వెనక్కి వస్తున్నాయని ఉదహరించారు. హైదరాబాద్‌లోని బాపూఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో గాంధీ ఐడియాలజీ కేంద్రంగా అభివృద్ధి



చేస్తామన్నారు. ఈసా, మూసా నదులు కలిసే చోట బాపూ ఘాట్ ఉన్నదనీ, గుజరాత్‌లోని సర్దార్ వల్లభారు పటేల్ విగ్రహంలా బాపూఘాట్‌లో గాంధీజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. మూసీ పునరుజ్జీవాన్ని, బాపూ ఘాట్ అభివృద్ధిని బీఆర్ఎస్, బీజేపీ వ్యతిరేకిస్తున్నాయని చెప్పారు. గుజరాత్‌లో సబర్మతి రివర్ ఫ్రంట్ నిర్మించుకున్నారనీ, తాము మూసీ పునరుజ్జీవం చేస్తామంటే ఎందుకు అడ్డుపడుతున్నారని ప్రశ్నించారు. ఫ్యూచర్ సిటీ, రీజనల్ రింగ్ రోడ్డు, రేడియల్ రాడార్, ఇరిగేషన్ ప్రాజెక్టులతో తెలంగాణ పురోగతి సాధించి గుజరాత్‌కు పోటీ ఇస్తుందనే భయం బీజేపీకి ఉందనీ, దానికి బీఆర్ఎస్ వత్తాసు పలుకుతున్నదని అన్నారు. పదేండ్లు ప్రభుత్వాన్ని నడిపిన మాజీ సీఎం కేసీఆర్ పదిసార్లు కూడా సెక్రెటేరియట్‌కు రాలేదనీ, ప్రతిపక్ష హౌదా ఇస్తే పది నిమిషాలు అసెంబ్లీలో కూర్చుని వెళ్లిపోయారని విమర్శించారు. ఆయనకు ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదన్నారు. ఆయనకు ప్రజలు ఇచ్చిన తీర్పు నచ్చకుంటే ఇంట్లో కూర్చోవాలనీ, ప్రభుత్వాన్ని పనిచేయనివ్వాలని సూచించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘోర పరాజయం చెందిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ప్రజల ఆలోచనలు పట్టించుకోకుంటే వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌కు ప్రతిపక్ష హౌదా కూడా దక్కదనీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సర్కార్‌ను పడగొట్టాలని అనుకుంటే, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే స్వయంగా తనకు మద్దతుగా నిలిచారని చెప్పారు.

# నేడు కేబినెట్ భేటీ

(మొదటి తరువాయి)

విచారణలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. వీటితో పాటు అసెంబ్లీ సమావేశాలు, బడ్జెట్ రూపకల్పన, పంటల బీమాపైనా మంత్రుల బందం చర్చించనుంది. ఆగస్టు 15లోగా పంట రుణాల మాఫీ చేస్తామంటూ సీఎం ప్రకటించిన నేపథ్యంలో,ప్రధానంగా ఇదే అంశంపై క్యాబినెట్‌లో చర్చించే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. రుణమాఫీకి సుమారు రూ.30వేల కోట్లు, రైతుభరోసాకు మరో రూ.7వేల కోట్లు అవసరమవడంతో, నిధుల సేకరణ ఎలా అనే అంశంపై కేబినెట్‌లో చర్చించి కీలక నిర్ణయం తీసుకోనున్నారు. రైతులతో ముడిపడి ఉన్న ఈ రెండు అంశాలు రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకోవడంతో సాధ్యమైనంత త్వరగా వీటిని అమలు చేసి ప్రతిపక్షాల విమర్శలకు చెక్ పెట్టాలని అధికార కాంగ్రెస్ పార్టీ భావిస్తున్నది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ముందు ఏకకాలంలో, ఏక మొత్తంలో రైతులు తీసుకున్న రూ.2లక్షల వరకు రుణాలన్నీ ఎలాంటి షరతులు లేకుండా మాఫీ చేస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా రుణమాఫీ విషయంలో కొందరిని మినహాయించాలని నిర్ణయం తీసుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న పీఎం కిసాన్, ప్రధాన మంత్రి బీమా యోజన పథకంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇన్‌కం ట్యాక్స్ చెల్లించే వారు, ఉద్యోగులకు దీని నుంచి మినహాయింపు ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో .రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇదే ఆలోచనతో ఉన్నట్టు తెలిసింది. రుణమాఫీ పథకానికి ఎప్పటి నుంచి కట్ ఆఫ్ డేట్‌ను నిర్ణయించాలి, ఇంకా ఎలాంటి నిబంధనలు విధించాలన్నదానిపై కసరత్తు చేస్తున్నారు. దీనిపై క్యాబినెట్ భేటీలో కూలంకషంగా చర్చించి, మంత్రుల అభిప్రాయాలను కూడా తెలుసుకోవాలని సీఎం ఆలోచిస్తున్నారు. అలాగే అసెంబ్లీ వర్షాకాల సమావేశాలను నిర్వహించాల్సి ఉన్నందున ప్రారంభ తేదీని ఖరారు చేయనున్నారు. ఇప్పటికే ఫిబ్రవరిలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రభుత్వం ఈ సమావేశాల్లో పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు సమాయత్తమవుతోంది. ఎన్నికల కోడ్ అనంతరం జరుగుతున్న ఈ భేటీలో వివిధ పథకాలకు, అభివృద్ధి పనులకు కేటాయింపులు, సమావేశాల నిర్వహణ, అధికార చిహ్నం, పార్లమెంట్ సెగ్మెంట్‌కో జిల్లాగా, 17 జిల్లాలకు కుదింపు, రాష్ట్ర విభజన అంశాల్లోని 9, 10 షెడ్యూల్‌కు సంబంధించిన ఆస్తులపైనా చర్చించన్నుట్టు సమాచారం. గవర్నర్ సంతకమయినా సాంకేతిక సమస్యతో బ్రేక్ పడ్డ ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగుల విలీనంతో పాటు ఏపీ తెలంగాణ ఉద్యోగుల అంశాల గురించి ఈ భేటీలో చర్చించే అవకాశముంది. ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తోన్న ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో వచ్చిన అవినీతి, ఆరోపణలు, చత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారంలో వెలుగుచూసిన కుంభకోణంపై కొనసాగుతోన్న విచారణలు, కేంద్ర నివేదికల ఆధారంగా మాజీ సీఎం కేసీఆర్‌తో పాటు గత ప్రభుత్వంలో ఆయా శాఖలకు వ్యవహరించిన మంత్రులు, అధికారులపై తీసుకోవాల్సిన చర్యల గురించీ ఈ భేటీలో చర్చించే అవకాశాలున్నట్టు తెలుస్తోంది.

# కరెంట్ ఛార్జీలే తెలంగాణ ఉద్యమ పునాది

(మొదటి తరువాయి)

అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే అదే పరిస్థితి తేవటం శోచనీయమని అన్నారు. ఈఆర్సీ ఛైర్మన్ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని.. ఈ ప్రాంత బిడ్డగా తెలంగాణ ప్రయోజనాలకు నష్టం చేకూర్చే ప్రతిపాదనలను తిరస్కరించాలని మిమ్మల్ని కోరుతున్నా అని అన్నారు. విద్యుత్ వ్యాపార వస్తువుగా చూడవద్దని.. రాష్ట్ర ఆర్థిక ప్రగతికి చోదక శక్తిగా భావించాలని కోరారు. విద్యుత్ ఛార్జీల పెంపునకు సంబంధించి ఈఆర్సీ సిరిసిల్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నా నియోజకవర్గంలోని సెస్ అనేది చాలా ప్రతిష్టాత్మక సంస్థ అని కేటీఆర్ తెలిపారు. దేశంలో సహకార రంగంలో ఉన్న చాలా తక్కువ విద్యుత్ సంస్థల్లో సెస్ ఒక్కటి అని చెప్పారు. మా నేతృత్వంలోని ఇక్కడి సెస్ పాలక వర్గం బ్రహ్మాండంగా పనిచేస్తోందని అన్నారు. డిస్కంలతో పోల్చితే మా సెస్ పనితీరు 100 శాతం మెరుగు అని గర్వంగా చెబుతున్నా అని అన్నారు. గతంలో సెస్ ను రాష్ట్ర ప్రభుత్వంలోని సంస్థల్లో కలపాలని ప్రయత్నిస్తే ఇక్కడి ప్రాంత వాసులు వ్యతిరేకించారని గుర్తుచేశారు. వ్యవసాయ విద్యుత్‌ను 5 నుంచి 7.5 హెచ్‌పీకి పెంచాలని.. 7.5 హెచ్‌పీకి సబ్సిడీ ఇవ్వాలని కోరారు. గతంలో ఎన్‌పీసీడీఎల్ సగటు ధర నిర్ణయించేదని.. కానీ ఆ తర్వాత బల్క్ సప్లయ్ టారిఫ్ ఆధారంగా నిర్ణయిస్తోందని.. సర్ ఛార్జీ కూడా అమలు చేస్తున్నారని తెలిపారు. సెస్ ను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పరిపుష్టమైన సబ్సిడీ ఇస్తూ ఎప్పటికప్పుడు ఆ డబ్బు ప్రభుత్వం నుంచి సంస్థకు వచ్చే విధంగా గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంత శాసనసభ్యునిగా నేతన్నల సమస్యలు తెలిసిన వ్యక్తిగా మిమ్మల్ని విజ్ఞప్తి చేస్తున్నా అని అన్నారు. తెలంగాణ ఏర్పడిన నాడు మనం తీవ్రమైన విద్యుత్ కొరతతో ఉన్నామని కేటీఆర్ అన్నారు. పారిశ్రామికవేత్తలు పవర్ హాలిడేస్ వద్దని ఇందిరా పార్క్ వద్ద ధర్నాలకు దిగిన పరిస్థితి ఉండేదని.. మరోవైపు రైతులు కరెంట్ లేక తీవ్ర నిరాశలో ఉన్న పరిస్థితి ఉందని గుర్తు చేశారు. సిరిసిల్లలో కూడా పవర్ లూమ్ పరిశ్రమ కరెంట్‌తోనే ముడిపడి ఉందన్నారు. ఇక్కడ కూడా కరెంట్ లేక ఎంతో మంది నేతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. తెలంగాణ అభివృద్ధికి సంబంధించి ప్రతి మనిషికి విద్యుత్‌తో విడదీయరాని సంబంధం ఉందని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలు పదేళ్ల పాటు విద్యుత్ సంస్థలకు స్వర్ణయుగంగా మారిందని కేటీఆర్ అన్నారు. కానీ కాంగ్రెస్ వచ్చిన 10 నెలల్లోనే కరెంట్ కోతలు మొదలయ్యాయని తెలిపారు. దానికి తోడు ఇప్పుడు కరెంట్ ఛార్జీల వాతలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పాలకులకు విజన్ ఉంటే.. సంపద పెంచి పేదలకు పంచాలి.. కానీ.. ప్రజలపై కరెంట్ చార్జీల భారం మోపి.. సంపద పెంచుకోవాలనే ఆలోచన చేయటం దుర్మార్గమని అన్నారు. డిస్కమ్‌లంటే డిస్ట్రిబ్యూషన్ సంస్థలే తప్ప ఖజానాకు కంట్రిబ్యూషన్ చేసే కంపెనీలు కాదని సూచించారు. విద్యుత్ అంటే వ్యాపారం కాదు.. రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించే రథచక్రమని అన్నారు. విద్యుత్ సంస్థల బలోపేతం కోసం చేసే ఖర్చు భారం కాదని.. అది ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు.

# హైదరాబాద్‌లో పోలీస్ కుటుంబాల ఆందోళన

(మొదటి తరువాయి)

సచివాలయం ముట్టడికి యత్నించారు. 'ఏక్ పోలీస్-ఏక్ స్టేట్' విధానాన్ని అమలు చేసి తమ భర్తలకు ఒక దగ్గర డ్యూటీ చేసే అవకాశం కల్పించాలని కానిస్టేబుళ్ల భార్యలు డిమాండ్ చేశారు. అది అమలు అయ్యే వరకు మెస్ తీసివేసి ఒకే దగ్గర 3 నుంచి 5 సంవత్సరాలు పోస్టింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిక్రూట్‌మెంట్ విధానంలో ప్రత్యేక బలగాలుగా కొంతమంది ఉద్యోగులను తీసుకుంటారని, బెటాలియన్ల ఉద్యోగాలు చేయడం వల్ల తాము కుటుంబాలకు దూరమవుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. కానిస్టేబుల్స్ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున సెక్రటేరియట్ వద్దకు చేరుకోవడంతో టెన్షన్ వాతావరణం నెలకొంది.గత కొన్నిరోజులుగా జిల్లాల్లో కొనసాగుతున్న బెటాలియన్ పోలీస్ కుటుంబాల ఆందోళనలు హైదరాబాద్‌కు వ్యాపించాయి. బెటాలియన్ పోలీస్ కుంటుంబాల సభ్యులు సచివాలయ ముట్టడికి యత్నించారు. సెక్రటేరియట్ ముందు బెటాలియన్ కానిస్టేబుళ్ల భార్యలు, కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. ఒకే దగ్గర విధులు నిర్వర్తించేలా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మొండి వైఖరితో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఏక్ పోలీస్ హామీ ఏమైందని ప్రభుత్వాన్ని నిలదీశారు. తమ కుటుంబ సభ్యుల బాధలను అర్ధం చేసుకోవాలన్నారు. కాగా, వారిని అడ్డుకున్న పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అందరి పోలీసుల్లాగే తమ భర్తలు కూడా పరీక్షలు రాసి, ఫిజికల్ టెస్టుల్లో పాసై, 9 నెలలు కఠోర శిక్షణ తీసుకున్నవారేగా? వాళ్లకెందుకు మిగతా సివిల్, ఏఆర్ పోలీసుల్లాగా ఒకే చోట డ్యూటీలు వేయరు? వాళ్లను కట్టుకున్న పాపానికి మేమేం తప్పు చేశాం? అంటూ బాధిత బెటాలియన్ కానిస్టేబుళ్ల భార్యలు ప్రభుత్వాన్ని నిలదీసారు. 'మా భర్తలు ఏడాదికి మూడు జిల్లాలు తిరగాల్సి వస్తుంది. మేము ఎక్కడ ఉండాలి? మా బిడ్డలు ఎక్కడ చదువుకోవాలి? చేసేది పోలీసు ఉద్యోగమైనా ఈ తిరుగుడేంది?' అని ప్రశ్నించారు. పోలీసు ఉద్యోగం చేస్తున్న తమ భర్తలను తోటి పోలీసులే జీతగాండ్లలాగా చూస్తున్నారని.. పొద్దున్నే పలుగు, పారలతో గడ్డి పీకిస్తున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. రాష్ట్రంలో సివిల్, ఏఆర్ పోలీసుల మాదిరిగానే బెటాలియన్ పోలీసులకు వారు కోరుకున్న జిల్లాలో కనీసం 3-5 ఏండ్లు ఒకే చోట పనిచేసే వెసులుబాటు కల్పించాలని ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు.

# సిజెఐగా జస్టిస్ ఖన్నా 11న ప్రమాణం

(మొదటి తరువాయి)

కొనసాగుతారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయమూర్తిగా పనిచేస్తున్న జస్టిస్ ఖన్నా, ప్రస్తుత సిజెఐ చంద్రచూడ్ పదవీ విరమణ తర్వాత నవంబర్ 11న ఆ పదవిని చేపట్టనున్నారు. జస్టిస్ చంద్రచూడ్ ఇప్పటికే జస్టిస్ ఖన్నా పేరును తుదిపరి ప్రధాన న్యాయమూర్తి పదవికి సిఫార్సు చేశారు. ప్రస్తుత న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ 65 ఏళ్ల వయసులో పదవీ విరమణ చేసిన ఒక రోజు తర్వాత, నవంబర్ 11న జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. జస్టిస్ చంద్రచూడ్ నవంబర్ 8, 2022న సీజేఐగా బాధ్యతలు స్వీకరించారు. జస్టిస్ ఖన్నా నియామకానికి ప్రభుత్వ ఆమోదాన్ని ధృవీకరిస్తూ, కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ ఎక్స్ ద్వారా ఈ విషయాన్ని ప్రకటించారు. జస్టిస్ ఖన్నా 183 రోజులు మాత్రమే సీజేఐ ఉండనున్నారు. అంటే ఆయన కేవలం ఆరు నెలలు మాత్రమే ఈ పదవిలో ఉంటారన్నమాట. అతను మే 13, 2025న పదవీ విరమణ చేయనున్నారు. మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి హన్స్ రాజ్ ఖన్నా మేనల్లుడు జస్టిస్ సంజీవ్ ఖన్నా జబల్‌పూర్ కేసులో ఇచ్చిన తీర్పుతో ఆయన ప్రసిద్ధి చెందాడు.

# భారత్‌లో పెట్టుబడులు పెట్టండి

(మొదటి తరువాయి)

ప్రధాని మోడీ ప్రసంగించారు. 'మేక్ ఇన్ ఇండియా' 'మేక్ ఫర్ ది వరల్డ్' చొరవలో చేరాల్సిందిగా విదేశీ పెట్టుబడిదారులను కోరారు. నైపుణ్యాలు కలిగిన భారతీయుల కోసం 20వేల నుండి 90వేలకు వీసాలను పెంచాలని జర్మనీ నిర్ణయించింది. భారత్‌లో నైపుణ్యాలు, ప్రతిభా పాటవాలు కలిగిన కార్మిక శక్తి పట్ల జర్మనీ వ్యక్తం చేసిన విశ్వాసం అద్భుతంగా, విస్మయపరిచే రీతిలో వుందని మోడీ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ వాణిజ్యానికి, ఉత్పత్తికి భారత్ ప్రధాన కేంద్రంగా మారుతోందని అన్నారు. శక్తివంతమైన ప్రజాస్వామ్యం, జనాభా, డిమాండ్, డేటా వంటి బలమైన పునాదులపై నేడు భారత్ నిలబడి వుందని అన్నారు.

# సుందరీకరణకు ఓకే...ఇళ్ల కూల్చివేతలకు నో

(మొదటి తరువాయి)

చేపడితే తాము కరసేవ కూడా చేస్తామని స్పష్టం చేసింది. మూసీ పేదలకు మద్దతుగా ఇందిరాపార్క్ వద్ద బిజెపి చేపట్టిన ధర్నాలో కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటెల రాజేందర్, మహేశ్వర్ రెడ్డి తదితరులు మాట్లాడారు. మూసీ ప్రాజెక్ట్‌కు లక్షన్నర కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్న వారు మూడు నెలల పాటు మూసీ పరివాహక ప్రాంతాల్లో నివాసం ఉంటే ప్రాజెక్టును విరమించుకుంటానంటూ ముఖ్యమంత్రి రేవంత్ చేసిన సవాల్‌ను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నాం.. మూసీ పరివాహక ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజల కోసం వారి ఇళ్లలో నివాసం ఉండేందుకు మేము సిద్ధం అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 10 నెలలు పూర్తి కావస్తోందని.. నిరుపేదలకు ఇచ్చేందుకు ఏ ఇంటికి రేవంత్ సర్కార్ శంకుస్థాపన చేయలేదని, భూమి పూజ చేయలేదని విమర్శించారు. కొత్తగా ఇవ్వకపోగా ఏండ్లుగా నివసిస్తున్న నిరుపేదల ఇండ్లను కూలుస్తోందని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయని.. ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలను గారడీలుగా మార్చి మసిపూసి మారేడుకాయ చేశారన్నారు. ప్రజలను సోనియా, రాహుల్, రేవంత్ మభ్యపెట్టారని విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు వాళ్ళు కూడా కార్పొరేషన్ ఏర్పాటు చేశారని.. ప్రజల ఇండ్లకు మార్కింగ్ వేసి ప్రజలను భయపెట్టారని తెలిపారు. కేసీఆర్ దారిలోనే రేవంత్ వెళ్తున్నారని ఆరోపించారు. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని.. కానీ పేదల ఇండ్లను కూలిస్తే మాత్రం ఊరుకోబోమని హెచ్చరించారు. మూసీకి ఇరువైపులా రిటైనింగ్ వాల్ సుందరీకరణ చేసుకోవాలన్నారు. మూసీ బాధితులు ఎవరైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్‌కు మూసీ పక్కన ఉండలేక పోతున్నామని చెప్పారా.. మా ఇండ్లు కూల్చమన్నారా. రేవంత్‌కు కలపడినట్టు ఉంది. అయితే ఆ కల లక్షన్నర కోట్లపైన అయి ఉండొచ్చు.. కానీ పేద ప్రజలకు మంచి చేయాలనేది మాత్రం కాదు అంటూ వ్యాఖ్యలు చేశారు. మూసీ బాధితులకు అండగా బీజేపీ ఉంటుందని స్పష్టం చేశారు.

# మంత్రి కొండా సురేఖకు కోర్టు మొట్టికాయ

(మొదటి తరువాయి)

ఇంకెప్పుడూ కేటీఆర్ గురించి అడ్డగోలు వ్యాఖ్యలు చేయవద్దని స్పష్టం చేసింది. మంత్రి కొండా సురేఖపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వేసిన పరువు నష్టం దావాపై సిటీ సివిల్ కోర్టులో విచారణ జరిగింది. కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలను న్యూస్ ఛానళ్లు, యూట్యూబ్, సోషల్ మీడియాలో తొలగించాలని పేర్కొంది. అనంతరం తదుపరి విచారణను కోర్టు వచ్చే నెల 21కి వాయిదా వేసింది. తన పరువుకు భంగం కలిగేలా కొండా సురేఖ వ్యాఖ్యలు చేశారంటూ ఆమెపై రూ.100కోట్లకు కేటీఆర్ దావా వేసిన విషయం తెలిసిందే. గతంలోనూ కొండా సురేఖ ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సంఘం ఈ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించింది. అయినప్పటికీ మంత్రి కొండా సురేఖలో ఎలాంటి మార్పు రాలేదు. తన వ్యక్తిత్వ హననం చేసే విధంగా చేసే ఏ ఆరోపణలను సహించేది లేదని ఇప్పటికే కేటీఆర్ స్పష్టం చేశారు. ఇకపై తన గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారికి ఆయన ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. కేసులో కోర్టు తాజా కామెంట్లతో కేటీఆర్ కు బలం చేకూరినట్లయింది. కొండా సురేఖపై దాఖలుచేసిన పరువునష్టం దావాలో కేటీఆర్ ప్రజాప్రతినిధుల కోర్టులో తన వాంగ్మూలం ఇచ్చిన విషయం తెలిసిందే. మంత్రి మాట్లాడిన మాటలు కొన్ని చెప్పలేని విధంగా ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. వ్యక్తిగతంగా తనకు, పార్టీ ప్రతిష్ఠకు గండికొట్టాలనే ఉద్దేశంతో అనుచిత వ్యాఖ్యలు చేశారని తెలిపారు. బహిరంగంగా అసభ్య పదజాలాన్ని చదవడం మంచిదికాదని, ఆమె చేసిన వ్యాఖ్యలను పిటిషన్‌లో పేర్కొన్నట్టు విన్నవించారు.

# సంపాదకీయం

## సమగ్ర వ్యవసాయ విధానమే శరణ్యం !


ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడం వదిలేసి కేవలం ఉచిత పథకాలతో వారిని బుట్టలో వేసుకునే ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి. సమగ్ర వ్యవసాయ విధానాలు రూపొందించడంలో పాలకులు ఎప్పటి కప్పుడు విఫలం అవుతూనే ఉన్నారు. ఇలా ఎన్నాళ్లు చేసిన ప్రయోజనం శూన్యమని తేలింది. రైతుబంధు, రైతు రుణమాఫీ అన్నది కేవలంతాతా÷-కాలిక లేపనం తప్ప మరోటి కాదు. ఇలా చేస్తూ పోతే ఖజానా గుల్లవ్వడం తప్ప రైతులు బాగు పడరు. అలా బాగుపడివుంటే ఈ పాటికి రాజులయ్యేవారు. అలా కాకుండా నిపుణులతో చర్చించి వారి సమస్యలను ఎజెండా చేసుకుని ముందుకు సాగాలి. నిజానికి రైతులకు కావాల్సింది ఇలాంటి తాయిలాలు కావని గుర్తించాలి. ముందుగా సాగునీట సమస్యను పరిష్కరించాలి. నీరు అందుబాటులో లేకుంటే కమ్యూనిటీ బోర్ల ద్వారా నీటిని అందించాలి. చెరువులు, కుంటలను బాగు చేయాలి. కాలువలను మరమ్మత్తులు చేయాలి. నదుల నుంచి నీరు చెరువల్లోకి వచ్చేలా చేయాలి. చిన్ననీటి వనరులను అభివృద్ధి చేయాలి. ఇకపోతే ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలి. ఏ పంటలు వేయాలో..ఏ భూమిలో ఏ పంటలు పండిస్తే మంచిదో ముందే తెలియచేయాలి. రైతులను కమిటీలుగా ఏర్పాటు చేసి వారు సమిష్టి వ్యవసాయం దిశగా అడుగులు వేసేలా చేయాలి. వారు వేసే పంటలను సకాలంలో మద్దతు ధరలు చెల్లించి కొనుగోలు చేయాలి. లేదా అందుకు తగ్గట్లుగా మార్కెట్‌ను కల్పించాలి. పంటలకు అవసరమైన రుణాలను తక్కువ వడ్డీలకు లేదా వడ్ఈలేని రుణాలను అందించాలి. ఉచిత కరెంట్‌ను కూడా అవసరమైన మేరకు మాత్రమే వినియోగించేలా నియంత్రణ చేయాలి. ప్రకృతి వైపరీత్యాల సమయంలో నష్టపోయిన పంటలకు వెంటనే పరిహారం అందించేలా బీమా సదుపాయం కల్పించాలి. ఇవన్నీచేయడం ద్వారా రైతులను ఆదుకోవచ్చు. అభివృద్ధి చేయవచ్చు. ఇప్పుడు వ్యవసాయానికి చేస్తున్న ఖర్చులను విభజిస్తే ఇవన్నీ సాకారం అవుతాయి. అలాగే పంటలు పండించే రైతులకు దీని ద్వారా నేరుగా మేలు జరుగుతుంది. పంటలు వేయని, పండిచని రైతులకు ఇవన్నీ వర్తించకుండా చూడాలి. నిజమైన రైతులకు ప్రయోజాలను కల్పించిన వారం అవుతాం. కానీ ఓటు బ్యాంక్‌కు అలవాటు పడ్డ పాలకులు, ఎంతసేపు రైతుబంధు, రుణమాఫీ అంటూ గోల చేస్తున్నారు. ఉచితవిద్యుత్, రైతుబంధు ద్వారా పంట పెట్టుబడి, సాగునీటి సౌకర్యాలు కల్పిస్తున్నా రైతులు అప్పుల్లో కూరుకుపోతున్నారు. పంటల కోసం తెగ అప్పులు చేసి, ఆ తరవాత తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రాష్ట్రంలో ఆత్మహత్యకు పాల్పడిన ఒక్కో రైతుకు సగటున రూ.3 నుంచి రూ. నాలుగున్నర లక్షల అప్పు, 5 ఎకరాల్లోపు భూములు ఉన్నట్లు గుర్తించారు. ఆత్మహత్య చేసుకున్న రైతుల్లో 92శాతం మంది కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్‌బీమా యోజనలో చేరలేదని తెలుస్తోంది. 47శాతం మంది రైతులు ఆత్మహత్యలు అప్పుల వల్లనే చేసుకుంటున్నట్లు ఎన్ఐఆర్‌డీపీఆర్ గుర్తించింది. రైతుల ఆదాయం తగ్గిపోయిందని, వేలల్లో ఆదాయం ఉంటే లక్షల్లో అప్పులు ఉండడం వల్లనే ఒత్తిడిలు భరించలేక అప్పుల పాలవుతున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. అప్పులు ఇచ్చిన వారి ఒత్తిడి భరించలేక ఆత్మహత్యలు జరుగు తున్నట్లు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీరాజ్ గుర్తించింది. నవంబర్, ఏప్రిల్, మే నెలల్లో ఆత్మహత్యలు జరుగుతున్నాయి. రుణ మాఫీలు సరిగా జరగకపోవడం, దీనిపై సరైన నిర్ణయం లేకపోవడం వల్ల రైతుల్లో తీవ్రమైన అసంతృప్తి, ఆందోళన నెలకొంటుంది. దీనికి తోడు జిల్లాల్లో కౌలు రైతుల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. కౌలు రైతుల్లో సగం మంది అప్పులపాలై ఆందోళన చెందుతున్నారు. వీరికి కనీసం రైతుబంధు లాంటి స్కీములు కూడా అమలు చేయకపోవడం వల్ల వారు అసంతృప్తితో ఉన్నారు. సాగుభూమి ఎప్పటికప్పుడు తగ్గిపోవడం, కమతాలు చిన్నవిగా ఉండడం, వ్యవసాయంపై ప్రభావం చూపుతున్నట్లు స్పష్టమవుతోంది. సాగు చేస్తున్న పంటలకు ఆశించిన ధరలు రాకపోవడం వల్ల రైతులకు ఇబ్బందులు ఎదురవు తున్నాయి. రైతుల అవసరాల మేరకు బ్యాంకులు రుణాలు అందించడం లేదు. దీంతో వడ్డీ వ్యాపారస్తుల వద్దకు వెళ్లాల్సి వస్తోంది. తీరా అప్పులు తీర్చలేక వారు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి ఏర్పడుతుంది. ప్రభుత్వ రుణమాఫీ పథకం అమలు చేస్తున్నప్పటికీ విడతల వారీగా బ్యాంకుల్లో జమ చేయడం వల్ల పెద్దగా ప్రయోజనం ఉండడం లేదు. 55 నుంచి 60 శాతం మంది రైతులు బ్యాంకుల నిబంధనలు భరించలేక ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దగ్గర అత్యధిక వడ్డీలు చెల్లించి అప్పులను తీసుకుంటున్న దాఖలాలున్నాయి. ఇకపోతే ధాన్యం కొనుగోళ్లు ఒక ఎత్తయితే తడిసిన ధాన్యం కొనడం మరో ఎత్తు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యంతో రైతులు లబోదిబోమంటున్నా..పాలకులు ఎవరు కూడా పట్టించుకోవడం లేదు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ధాన్యం తడవడంతో పాటు పంటలు చాలావరకు నీటమునుగుతున్నాయి. వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం సకాలంలో రంగంలోకి దిగడంలేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఏటా తడిసిన ధాన్యంతో రైతులు లబోదిబో మంటున్నారు. మరోవైపు ధాన్యం కొనుగోళ్లు చేయాలని రైతులు ఆందోళన చెందుతున్నా ఆదుకునే వారు,సమాధానం చెప్పడం లేదు. ధాన్యం కొనుగోళ్లలో శ్రద్ధ చూపని పాలకులు కిలో రూపాయి బియ్యం విషయంలో ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. మరోవైపు తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వం అందచేస్తున్న కిలో రూపాయి బియ్యం పథకం పక్కదారి పడుతోంది. రూపాయికి కొత్తిమీర కూడా లభించని ఈ రోజుల్లో ఇంకా ఈ పథకాన్నికొనసాగించడం ఆర్థిక భారం తప్ప మరోటి కాదు. ఆర్థిక మందగమనం నేపథ్యంలో అనేక పథకాలను సమీక్షించాల్సి ఉంది. నిరుపేదలకు ఉచిత పథకాలపై సమీక్షించకుంటే తెలుగు రాష్ట్రాల్లో ఆర్థికమాంద్యం కూడా తీవ్ర ప్రభావం చూపగలదు. ప్రజలు చెమటోడ్చి పన్నుల రూపంలో కట్టిన డబ్బులు వృథా పథకాలతో దుబారా చేస్తున్న పథకాలకు చరమగీతం పలకలి. నిజానికి ఈ డబ్బులతో రైతుల వద్ద ఉన్న ధాన్యం కొంటే కొంత ఊరట కలిగేది. ధాన్యం కొనడం వల్ల ఎంత ఖర్చువుతుందో అంత లెక్క కట్టి ఆ మేరకు బియ్యం పథకం ధరలను పెంచాలి. ప్రజల డబ్బులకు జవాబుదారీగా ఉండాల్సిన పాలకులు తమకు అనుగుణంగా, ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను కొనసాగించడం సరికాదు. ఈ క్రమంలో సమగ్రవ్యవసాయ విధానంపై కసరత్తు చేయాలి. వ్యవసాయరంగ నిపుణులను, అనుభవమున్న రైతులను సమీకరించి సమగ్రంగా చర్చించాలి. అప్పుడే వ్యవసాయాన్ని పండగ చేయవచ్చు.

# రష్యా ఒంటరి కాదు-'బ్రిక్స్' సందేశం




ఉడుత ఊపులకు భయపడేది లేదు, ఆంక్షలు విధించినా మరొకటి చేసినా రష్యా ఒంటరి కాదు అన్నదే రష్యాలోని కజాన్ పట్టణంలో జరిగిన పదహారవ వార్షిక " బ్రిక్స్‌ప్లస్ " శిఖరాగ్ర సభ సందేశం. ప్రపంచాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని చూస్తున్న అమెరికా, దాని అనుంగు దేశాలకు సున్నితంగా చేసిన ఒక హెచ్చరిక ఇది. అయితే నిర్దిష్టంగా సాధించిందేమిటి? అని అడిగేవారికి అరగ్లాసు నిండిన ఉదాహరణ మాత్రమే చెప్పగలం. ప్రభుత్వాల మధ్య సహకారం, వివిధ అంశాలపై ఉమ్మడి అవగాహన సాధన వంటి వాటిపై కేంద్రీకరణతో ప్రారం భమైన ఈ కూటమి ఇంకా బాల్యదశలోనే ఉంది. అమెరికా డాలరు ఆధిపత్యం నుంచి బయటపడటంతో పాటు అనేక అంశాల మీద సానుకూల వైఖరితో ముందుకు పోతున్న కారణంగానే ఈ కూటమిలో చేరేందుకు అనేక దేశాలు ముందుకొస్తున్నాయి. ముప్పు ఊహిస్తున్నవారు బుసలు కొడుతున్నారు. స్థాపకదేశాలైన బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా తరువాత చేరిన దక్షిణ కొరియాలతో పాటు ఇరాన్, ఈజిప్టు, ఇథియోపియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తొలిసారిగా సభ్యత్వహోదాతో హాజరు కాగా మరికొన్ని కొత్త దేశాలు కజాన్ సభకు హాజరయ్యాయి. గతం లోనే ఆహ్వానం అందుకున్న సౌదీ అరేబియా, అర్జెంటీనాలతో పాటు కొత్తగా ఆసక్తి చూపుతున్న లేదా దర ఖాస్తు చేసుకున్న అజర్‌బైజాన్, బెలారస్, టర్కీ, మంగోలియా వంటి రెండు డజన్ల దేశాలకు పుతిన్ ఆహ్వానం పంపాడు. రానున్న రోజుల్లో లాంఛనాలు పూర్తి చేసుకొని అవి చేతులు కలపబోతున్నాయి. ప్రపంచ భూవిస్తీర్ణంలో 30, జనాభాలో 45శాతం ఉన్న దేశాలు ఈ కూటమిలో ఉండగా జీడీపీలో 27శాతం, 5.2లక్షల కోట్ల డాలర్ల విదేశీ మారక ద్రవ్యం కలిగిన ఈ కూటమి దేశాలను చిన్నవైనా పెద్ద దేశాలైనా విస్మరించజాలవు. న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్, బ్రిక్స్ కంటింజెంట్ రిజర్వు అరేంజ్‌మెంట్, బ్రిక్స్ గణాంకాల ఉమ్మడి ప్రచురణ వంటి చొరవలతో ఇటీవలి కాలంలో వివిధ అంశాలలో ధనిక దేశాల జి7 కూటమికి ఇవి సవాలు విసురుతున్నాయి. దీనర్థం, అమెరికా నాయకత్వంలోనికి కూటమి దేశాల మాదిరి ప్రపంచంలో దేశాలు, ప్రాంతాల మధ్య తంపులు పెట్టడం, ఆక్రమించటం, దురాక్రమణదారు లకు మద్దతు వంటి దుర్మార్గాలకు బ్రిక్స్ లేదా బ్రిక్స్ ప్లస్ మద్దతునిస్తుందని కాదు. అభివృద్ధిలో పోటీపడతుంది. తానాషాహీ నహీ చెలేగీ అని హెచ్చరిస్తాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేందుకు చట్టవిరుద్ధమైన బెదిరింపు చర్యలు, ఆంక్షలు చెల్లవని, అవి ఐరాస లక్ష్యాలు, నిరంతర వృద్ధి, పర్యావరణ ఒప్పం దాలకు విరుద్ధమని కజాన్ ప్రకటన హెచ్చరించింది. పలుచోట్ల హింసాకాండ, సాయుధ వివాదాలు పెరగటం పట్ల ఆందోళన వెల్లడించింది. ఏ ఒక్కదేశం పేరు ఈ ప్రకటనలో ప్రస్తావించకపోటాన్ని అవకాశంగా తీసుకుని ఉక్రెయిన్ యుద్ధం మీద కూటమి ఏకాభిప్రాయానికి రాలేకపోయిందని, ఇది తమ విజయమే అని ఉక్రెయిన్ చెప్పుకుంది. అదే అయితే సైనిక చర్య జరుపుతున్న రష్యాను కూడా బ్రిక్స్ తప్పు పట్టలేదు. ఈ వివాదంలో ఈ కూటమిలోని రెండు పెద్ద దేశాలైన చైనా, భారత్‌లు తట స్థంగా ఉన్నాయి, ఇదే సమయంలో పశ్చిమదేశాల ఆంక్షలను ఖాతరు చేయకుండా రష్యా నుంచి చమురు, ఇతర ఉత్పత్తులను ఈ రెండు దేశాలు గతంకంటే ఎక్కువగా కొనుగోలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సభ ఆక్రమిత పాలస్తీనా ప్రాంతం, దక్షిణ లెబనాన్‌లో నెలకొన్న పరిస్థితి మీద తీవ్ర ఆందోళన వెల్లడిం చింది. ప్రత్యేకించి సామూహిక మారణకాండ జరుపుతున్న గాజా, పశ్చిమగట్టు ప్రాంతాలలో ఇజ్రాయిల్ చర్యలను నిలిపి వేయాలని డిమాండ్ చేసింది. ఉగ్రవాదంతో సహా ముఖ్యమైన సమస్యలన్నింటి పట్ల బ్రిక్స్ సభ తన వైఖరిని తెలిపింది. పశ్చిమదేశాలు ఏర్పాటుచేసిన సంస్థలు కలవరపడుతున్న సమయంలో బ్రిక్స్ కూటమి కొత్త ఊపిరి పోసు కుంటున్నది. రష్యాను దెబ్బతీసేందుకు ఉక్రెయిన్ శాంతిసభల పేరుతో చేసిన ప్రయత్నం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే మాదిరిగా ఉంది తప్ప మరో అడుగు ముందుకు పడటం లేదు. తక్షణమే డాలరుకు ప్రత్నామాయంగా మరో కరెన్సీని బ్రిక్స్ ముందుకు తీసుకురాలేకపోయినా, ముందుగా తమ కరెన్సీలను పటిష్టపరచుకొనే పనిలో నిమగమైంది. అంతర్జాతీయ బ్యాంకింగ్, విత్త,ద్రవ్య చట్టాలు మొదలైన వాటి మీద కసరత్తు జరుపుతున్నది. వందల ఏండ్లపాటు ప్రపంచ సంపదలను కొల్లగొట్టి తెగబలిసి ఇంకా కావాలంటున్న సామ్రాజ్యవాద- ధనిక దేశాలు తమ ఆధిపత్యాన్ని అంతతేలికగా వదులుకోవు. అయితే గడ్డిపోచలు ఒకటైతే గజాన్ని కూడా బంధిస్తాయన్నట్లుగా తగిన సమయం రావాలి.

# వ్యాపార నిపుణతలో విలువల నిబద్ధత



రతన్ టాటాతో మా మొదటి సంకర్షణ సంతోషదాయకమైనది కాదు. తీవ్ర కాలుష్యంతో ఢిల్లీ ఉక్కిరిబిక్కిరి అవుతుంటే నిర్మలమైన గాలి పౌరుల హక్కు అని ఎలుగెత్తుతూ మేము ఒక ఉద్యమాన్ని ప్రారంభించాము. పిఎమ్ 2.5 అనే కణ రూప ద్రవ్యాన్ని డీజిల్ ఉద్గారిస్తుందనే వాస్తవాన్ని వైజ్ఞానిక పరిశోధనలు అప్పుడప్పుడే ధ్రువీకరిస్తున్న కాలమది. 1990ల నడిమి సంవత్సరాలలో అదొక కొత్త విషయం. డీజిల్‌తో నడిచే వాహనాల నుంచి పిఎమ్ 2.5 రేణువులు ఉద్గారమై గాలిలో కలిసి, ఆ కాలుష్య గాలిని పీల్చిన వారి ఊపిరితిత్తులలోకి చొచ్చుకుపోతాయి. పౌరుల ఆరోగ్యం దృష్ట్యా డీజిల్‌తో నడిచే వాహనాలతో వాటిల్లే ఆరోగ్య ప్రమాదాల గురించి నేను, (కీర్తిశేషుడు అయిన) నా సహచరుడు అనీల్ అగర్వాల్ విపులంగా రాశాము. వెన్వెంటనే మాకు టాటా మోటార్స్ కంపెనీ నుంచి ఒక పరువు నష్టం నోటీస్ వచ్చింది. అపనిందలతో తమ వ్యాపార నష్టానికి కారకులమవుతున్నామనేది ఆ హెచ్చరిక సారాంశం. రతన్ టాటా తన ఆటోమొబైల్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన రోజులవి. అది డీజిల్‌తో నడిచే వాహనం. తత్కారణంగా ప్రత్యర్థి కంపెనీలు (పెట్రోల్ కార్ల ఉత్పత్తిదారులు) అయిన మారుతి సుజుకి మొదలైన వాటి కంటే నానోకు విశేష స్థాయిలో వ్యాపార అనుకూలత సమకూరే అవకాశమున్నది. ఇదలా ఉంచితే టాటా మోటార్స్ మాకు జారీ చేసిన లాయర్ నోటీసుపై మేము ఏ మాత్రం వెనక్కి తగ్గలేదు. న్యాయస్థానంలో పోరాడడానికి నిశ్చయించుకున్నాం. దేశ సర్వోన్నత న్యాయస్థానంలో మాకు, టాటా మోటార్స్‌కు మధ్య తీవ్ర న్యాయపోరాటమే జరిగింది. మేము మా వాదనకే దృఢంగా కట్టుబడి ఉన్నాం అయితే ఈ న్యాయపోరాటంలో మా పరస్పర ఆగ్రహం నెమ్మదిగా శాంతించింది. అంతిమంగా నేను ఒక వాస్తవాన్ని గ్రహించాను: మేము డీజిల్ కార్లకు వ్యతిరేకంగా ఉద్యమించింది టాటా మోటార్స్ ప్రత్యర్థి కంపెనీల (పెట్రోల్ వాహనాల తయారీదారులు) తరపున అని తప్పుగా విశ్వసించినందునే రతన్ టాటా మాకు వ్యతిరేకంగా న్యాయపోరాటానికి ఉపక్రమించారు. అలాగే పిఎమ్ 2.5 విషయమై వైజ్ఞానిక పరిశోధనలు ధ్రువీకరిస్తున్న వాస్తవాల ప్రాతిపదికన మేము మా ఉద్యమాన్ని నిర్వహిస్తున్నామని నిరూపణ అవడంతో రతన్ మా నిజాయితీని గుర్తించారు. ఆటోమోటివ్ ఇంధనంగా డీజిల్ ప్రజల ఆరోగ్యానికి ఎనలేని హానికారి అవుతుందనే విషయాన్ని ఆయన అర్థం చేసుకున్నారు. దీంతో మా ఉద్యమం పట్ల ఆయన అభిప్రాయాలు, ఆలోచనలు మారాయి. అయితే టాటా మోటార్స్ తన డీజిల్ కార్ ప్రాజెక్టు నుంచి వెనక్కు తగ్గినట్టుగా భావించనవసరం లేదు. ఆ కంపెనీ ఆ వాహనాల ఉత్పత్తితో ముందుకు సాగింది. మేమూ, డీజిల్ వాహనాలకు వ్యతిరేకంగా మా ఉద్యమాన్ని విడనాడలేదు. మరి ఈ వ్యవహారం ఎలా ఒక కొలిక్కి వచ్చిందో తెలుసా? విరుద్ధ అభిప్రాయాలను ఆమోదించడమనే పాత కాలం మంచి ప్రజాస్వామిక సంప్రదాయాల స్ఫూర్తితో ఆ వివాదం ముగిసింది. రతన్ టాటా తన నానో కార్లను తొలుత ఢిల్లీ ఆటో మొబైల్ ఎగ్జిబిషన్‌లో విడుదల చేశారు. ఆ సందర్భంగా ఆయన నా పేరును ప్రస్తావించి సామాన్యులకు సైతం అందుబాటులో ఉండే నానో, సునీతా నారాయణ్ ఆమోదం పొందగలదనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు! ఆశ్చర్యపోయాను, వినమ్రంగా రతన్ టాటా విశాల, నిష్పాక్షిక దృక్పథాన్ని అంగీకరించాను. రతన్ టాటాతో నా రెండో అనుభవం మరింత వ్యక్తిగతమైనది, మనసును తాకేది. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ హయాంలో ఒకసారి నేను ఒక ఉన్నతస్థాయి విందు సమావేశంలో పాల్గొన్నాను. అత్యున్నత స్థాయి అధికారులు, పారిశ్రామిక దిగ్గజాలు, ప్రభావ ప్రాబల్యాలుగల రాజకీయ నాయకులు ఉన్న సమావేశమది. దేశ జనాభాలోని ప్రతి ఆదాయ వర్గం వారి అవసరాలను తమ ఆటోమోబైల్ కంపెనీ ఎలా తీరుస్తుందో రతన్ టాటా వివరిస్తున్నారు. ఆయన అప్పుడే బ్రిటన్‌లోని ఆటోమొబైల్ దిగ్గజం జాగ్వార్ కంపెనీని స్వాయత్తం చేసుకున్నారు. సంపన్నులు, సెలెబ్రిటీలు, ఉన్నత స్థాయి అధికారులకు మాత్రమే లభ్యమయ్యే కారు అది. మొట్టమొదటిసారి కారు కొనుక్కోదలిచిన వినియోగదారులకు అందుబాటులో ఉండేది నానో. ఆయన మాటల మధ్యలో నేను జోక్యం చేసుకుని ఒక విషయాన్ని చెప్పడాన్ని రతన్ వంరచిపోయారని వ్యాఖ్యానించాను. ఆయన కళ్లలో ఏదో కలత పొడసూపడం నాకు స్పష్టంగా కనిపించింది. పర్యావరణ ఉద్యమకారిణిగా నేను ఏదైనా ఇబ్బందికరమైన విషయాలను వెల్లడిస్తానని ఆయన అనుకున్నారు కాబోలు! అయితే నేను ఆయనకుగానీ మరెవరికిగానీ అప్రియమైన విషయాలు ఏవీ చెప్పలేదు. టాటా మోటార్స్ బస్సులు కూడా తయారు చేస్తున్నదని, అవి, కార్ల కంటే ఎంతో ఎక్కువ మందిని వారి గమ్యాలకు చేరుస్తున్నాయని, తమ కంపెనీ తాజాగా సిఎన్‌జితో నడిచే అధునాతన బస్సులను ఉత్పత్తి చేయడం ప్రారంభించిందనే విషయాన్ని ప్రస్తావించడాన్ని రతన్ టాటా మరచిపోయారని నేను అన్నాను. అందరూ నన్ను మెచ్చుకోలుగా చూడడాన్ని గమనించాను. సరే అటువంటి సమావేశాల్లో సంభాషణలు ఎప్పటి మాదిరిగానే సాధారణ విషయాల మీదకు మళ్లాయి. నేను ప్రస్తావించిన విషయం అంతటితో ముగిసినట్టేనని భావించాను. నేను పొరపడ్డాను. కొద్దిరోజుల అనంతరం టాటా మోటార్స్ అత్యున్నత స్థాయి అధికారి ఒకరు మా కార్యాలయానికి వచ్చారు. మేము నిర్వహిస్తున్న డీజిల్ వ్యతిరేక ఉద్యమ విషయమై ఆయన వచ్చారేమోనని నేను భావించాను అయితే తాను టాటా మోటార్స్ కార్ల తయారీ విభాగం నుంచి గాక బస్‌ల ఉత్పత్తి విభాగానికి చెందినవాడినని ఆ అధికారి చెప్పారు. రతన్ టాటాకు నేను చెప్పిందేమిటని ఆయన ప్రశ్నించారు. ఎందుకు అడుగుతున్నారని ప్రశ్నించగా తాను ఎందుకు వచ్చిందీ వివరంగా చెప్పారు.

## గున్న భీమయ్య యాదవ్ ను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నేత తాండ్ర కాశీనాథ్ రెడ్డి



షాద్ నగర్, అక్టోబర్ 25 ప్రజా స్వేచ్ఛ

ఎలికట్ట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గున్న భీమయ్య యాదవ్ పెద్ద కుమారుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు గున్న మల్లేష్ యాదవ్ ఆకస్మిక మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ నేత తాండ్ర కాశీనాథ్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎలికట్ట గ్రామంలోని వారి స్వగృహంలో తండ్రి గున్న భీమయ్య యాదవ్ ను తాండ్ర కాశీనాథ్ రెడ్డి పరామర్శించారు. వారి కుమారుడి మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు షాద్ నగర్ ప్రముఖ న్యాయవాధి మోముల బసప్ప, మాజీ వార్డు సభ్యులు వావిలాల సుజివన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు శ్రీశైలం, భవాని మాత గుడి చైర్మెన్ రాజు, మాజీ ఉప సర్పంచ్ రాజు,జాంగారి రవి, తదితరులు గున్న బీమయ్యను పరామర్శించారు.

## అయోడిన్ లోపల గురించి అవగాహన సదస్సు




ప్రజా స్వేచ్ఛ :/ నడికూడబీ

హనుమకొండ జిల్లా నడికూడ మండల కేంద్రంలో డిఎంహెచ్ ఓ డా.లలిత దేవి, మండల మెడికల్ ఆఫీసర్ డా. స్వాతి ఆదేశాల మేరకు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ రాయపర్తి సబ్ సెంటర్ లో నడికూడ మెడికల్ ఆఫీసర్ డా.సిరికొండ అనూహ్య ఆధ్వర్యంలో అయోడిన్ లోపల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహిచారు. డా.అనూహ్య మాట్లాడుతూ ఉప్పులో అయోడిన్ శాత ఎంత ఉందొ పరీక్ష చేశామని, రోజుకు ప్రతి మానవునికి వయస్సుకు తగినంత కన్న ఎక్కువైన, తక్కువైన తీసుకుంటే ఇబ్బందుల గురించి వాటితో పాటు అయోడిన్ లోపము వలన వచ్చు స్థితిని హైపో థైరాయిడిజం అంటారు. హైపో థైరాయిడిజంతో బాధపడే స్త్రీలు ముఖ్యముగా బరువు పెరగడం, చర్మం పొడిబారడం, జుట్టు రాలటం, ఋతుక్రమం తప్పటం, గర్భం ధరించలేకపోవటం, చురుకుగా పనిచేయలేకపోవటం లాంటి సమస్యలకు గురి అవుతారు. బుద్ధి మాంద్యం గల సంతానం పుట్టే అవకాశం ఉంటుంది అని డాక్టర్ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ విద్యాసాగర్, ఆశ వర్కర్లు సునీత, శారద గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సిడిఎఫ్ నిధుల నుండి పైప్ లైన్ మరమత్తులు



ప్రజా స్వేచ్ఛ :/ నడికూడబీ

పరకాల నియోజకవర్గ కేంద్రంలో నడికూడ మండలంలో 8, 9 వ వార్డులో ని పైపులైన్ కూడుక పోవడం వలన త్రాగునీరు కొరత ఏర్పడి ప్రజలు ఇబ్బంది పరిస్థితిలో ఉండగా సిడిఎఫ్ నిధుల నుండి పైప్ లైన్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్పెషల్ ఆఫీసర్ చేతన్ రెడ్డి, కార్యదర్శి సందీప్, మాజీ సర్పంచ్ ఊర రవీందర్రావు, మాజీ ఉపసర్పంచ్ కిన్నరమని, గుడిసెలు రంజిత్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ,ఆర్థిక సహాయం

**-50 కిలోల బియ్యం అందజేసిన కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి..**




ప్రజా స్వేచ్ఛ :/ నర్సంపేట ఆర్సి

నెక్కొండ మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నెక్కొండ గ్రామ పంచాయితీ కార్మికుడు ఈదునూరి జంపయ్య కుటుంబాన్ని నెక్కొండ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు,మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా జంపయ్య దశదిన కర్మ కార్యక్రమానికి 50 కిలోల బియ్యం మృతుని కుమారుడు ఈదునూరి రమేష్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు ఈదునూరి వెంకన్న, నెక్కొండ పట్టణ బీ ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు బొడ్డుపెల్లి రాజు,నాయకులు వడ్డూరి సంపత్,ఈదునూరి శ్రీనాథ్,ఈదునూరి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిసి కమిషన్ బృందం ముందు బీ సీ మహిళలు హాజరై వినతి పత్రాలు అందజేయాలి.






ప్రజా స్వేచ్ఛ

స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ల పెంపు అంశంపై రాష్ట్ర బీసీ కమిషన్ కార్యవర్గం క్షేత్రస్థాయి పర్యటనలకు ఉపక్రమించినందున బీసి కులాల ఉద్యమ పోరాటం సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా నాయకురాలు శ్రీమతి కుమ్మరి కోడూరి లీలావతి ప్రజాపతి గారు మాట్లాడుత ఈనెల 28వ తేదీ నుండి జిల్లాల వారీగా బీ సీ కమిషన్ చైర్మన్ గారు మరియు సభ్యులు పర్యటనలు చేపట్టనున్నారు. ఉమ్మడి జిల్లా కేంద్రాలలో కలెక్టరేట్ల ప్రాంగణంలో బహిరంగ విచారణ చేపట్టనున్నారు తొలుతగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు పర్యటనలో తొలి భాగముగా వస్తున్నారు బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్ గారు మరియు సభ్యులు రాపోలు జయప్రకాష్ గారు తిరుమలగిరి సురేందర్ గారు రంగు బాల లక్ష్మి గారు సభ్య కార్యదర్శి బాల మాయ దేవీలతో కలిసి వస్తున్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థలు కుల సంఘాలు సంక్షేమ సంఘాలు వివిధ పార్టీల నాయకులు. మహిళా నాయకురాల్లూ హాజరై వినతి పత్రాలు అందజేయుటకు భారీ సంఖ్యలో వివిధ కుల సంఘాల నాయకులు మహిళా నాయకురాల్లు హాజరుకావాలని ఈ సందర్భంగా లీలావతి గారు కోరుతున్నారు. సాధారణ ప్రజలు కూడా హాజరై బీ సి రిజర్వేషన్ల సాధనకు బీసీ కులాల జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అందులో బీ సీ కులాల మహిళలకు కూడా 33 లో సగం భాగం 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ వినతి పత్రాలు అందజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం మహిళా నాయకురాలు న్యాయవాది శ్రీమతి పేరం అలేఖ్య గారు శ్రీమతి తరిగొప్పుల లక్ష్మి మహేందర్ గారు కుమ్మరి మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు శ్రీమతి బాలమణి గారు తదితరులు పాల్గొన్నారు

# రహదారిని పునరుద్ధరించడానికి తక్షణమే చర్య తీసుకోవాలి



ప్రజా స్వేచ్ఛ

మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని డంపింగ్ యార్డు పక్కన నుంచి పోచంపల్లికి పోయే రహదారి నిర్మించే కార్యక్రమంలో భాగంగా అట్టి రోడ్డు గుండా పోయే దారిలో క్రిడకు సంబంధించిన గోడ అడ్డుగా ఉన్న నేపథ్యంలో ఈ రోజు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు ఈ రోజు క్రిడ డైరెక్టర్ వినోద్ కుమార్ సింగ్ గారిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ మన్సూరాబాద్ నుండి పాత పోచంపల్లి జెడ్.పీ.రోడ్డు సంబంధించి పోచంపల్లి రోడ్డు ఈ రహదారి 90 సంవత్సరాలకు పైగా ఉనికిలో ఉండే మరియు ఈ ప్రాంత వాసులకు కీలక అనుసంధానంగా ఉండే అని తెలిపారు.అటవీశాఖ(క్రిడ) ఈ రహదారికి అడ్డుగా గోడను నిర్మించడంతో ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది.అడ్డంకులు తొలగించాలని పలుమార్లు సంబంధిత అధికారులకు విన్నవించినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.సంబంధిత విభాగాలతో జరిపిన విచారణలో,వివిధ అధికారిక రికార్డులలో వివరించిన విధంగా,రహదారి నిజానికి దీర్ఘకాల ప్రజామార్గం అని తెలపడం జరిగింది అని తెలిపారు.అటవీశాఖ గోడ కారణంగా ఏర్పడిన అడ్డంకి కీలకమైన ప్రజామార్గాన్ని అడ్డుకోవడమే కాకుండా చాలా మంది నివాసితులు తమ రోజువారీ రాకపోకలకు ఆధారపడే ఔటర్ రింగ్ రోడ్డు కి ప్రవేశానికి ఆటంకం కలుగుతుంది అని తెలిపారు.ప్రజా ప్రయోజనం మరియు రహదారి ఉనికికి చారిత్రక మరియు చట్టబద్ధమైన ప్రాతిపదికన,అడ్డంకిని తొలగించడం ద్వారా మరియు ఈ ముఖ్యమైన మార్గంలో ప్రజల స్వేచ్ఛగా ప్రయాణించే హక్కును నిర్ధారించడం ద్వారా రహదారిని పునరుద్ధరించడానికి తక్షణమే చర్య తీసుకోవాలని కోరారు.వారు స్పందిస్తూ తప్పకుండా ఇట్టి విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్లి మీ యొక్క సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

## ఈనెల 27న జరిగే "సదర్ సమ్మేళనం" ను విజయవంతం చేద్దాం

**-యాదవ సోదరులకు పిలుపునిచ్చిన షాద్ నగర్ పట్టణ సీనియర్ నాయకులు గడ్డం శ్రీనివాస్ యాదవ్**



షాద్ నగర్, అక్టోబర్ 25 ప్రజా స్వేచ్ఛ

ఈనెల 27న హైదరాబాదు లోని ఇందిరా పార్క్ పక్కన ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే "యాదవ సదరు సమ్మేళనం" కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలోనే పెద్ద ఎత్తున జరుగుతున్న సందర్భంగా షాద్ నగర్ నియోజకవర్గం నుండి భారీ ఎత్తున యాదవులు తరలి వెళ్లడానికి సన్నద్ధమయ్యారని యాదవ సంఘం ముఖ్య నేతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ షాద్నగర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు గడ్డం శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున జన సమీకరణతో ఇట్టి కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్ కుమార్ యాదవ్ తో పాటు అన్ని కులాల ప్రజా ప్రతినిధులు నాయకులు, కులమతాలకతీతంగా ప్రతి ఒక్కరు హాజరవుతారని అన్నారు. ఈ రోజు షాద్ నగర్లో దున్నపోతు ప్రదర్శనను మరియు యాదవులంతా హైదరాబాద్ వెళ్లడానికి సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో షాబాద్ మల్లేష్ యాదవ్, నడి కూడ రఘునాథ్ యాదవ్, కౌన్సిలర్ నడి కూడ సరిత యాదగిరి యాదవ్, నక్క బాల్ రాజ్ యాదవ్, సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, పద్మారం వెంకటేష్ యాదవ్, బాలమోణి మల్లేష్ యాదవ్, బిజెపి రవి యాదవ్, నడి కూడ అశోక్ యాదవ్, నడి కూడా సంతోష్ యాదవ్, చిన్నయ్య గారి వెంకటేష్ యాదవ్, చీపిరి శివ రాములు యాదవ్, అన్నారం శ్రీశైలం యాదవ్, అనిల్ యాదవ్, వట్టెల లింగం యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# చుంచు రాజేందర్ కుటుంబానికి డిబిఎఫ్ అండగా ఉంటుంది





**-సమ సమాజం కోసం ఊరు వాడను ఏకం చేసిన చుంచు రాజేందర్!**
**-ఆయనకు తండ్రి లేని లోటు కుటుంబంతోపాటు సమాజానికి తీరనిలోటు!**
**-డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ వెల్లడి!**
**-డి బి ఎఫ్ ఆధ్వర్యంలో చుంచు రాజేందర్ కు పరామర్శ!**

హనుమకొండ అక్టోబర్ 25,ప్రజా స్వేచ్ఛ
హసన్ పర్తి మండలంలోని దేవన్నపేటకు చెందిన దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్)రాష్ట్ర ఉపాధ్యక్షుడు ,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ హన్మకొండ జిల్లా సభ్యులు చుంచు రాజేందర్ తండ్రి చుంచు వెంకటయ్య ఇటీవల మరణించగా శుక్రవారం దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ మరియు నాయకులు పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చుంచు వెంకటయ్య దేవన్నపేట గ్రామ వార్డు మెంబర్ గా పనిచేసి గ్రామ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని తన కుమారుడు చుంచు రాజేందర్ కు మహనీయుల బాటను చూపి సమ సమాజం కోసం పాటుపడేలా దోహదం చేశారని కొనియాడారు. నిరంతరం పీడిత,దళిత, అణగారిన, బహుజన, మైనారిటీ ,మహిళల సమస్యలపై నిరంతరం పోరాడుతూ వాటి పరిష్కారం కోసం పాటుపడుతున్న చుంచు రాజేందర్ తండ్రి వెంకటయ్య మరణం ఆయన కుటుంబంతోపాటు సమాజానికి కూడా తీరని ఆయన కుటుంబానికి డిబిఎఫ్ అండగా ఉంటుందని పి.శంకర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిబీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్ కుమార్, మెదక్ జిల్లా అధ్యక్షుడు దుబాసి సంజీవ్, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, డిబిఎఫ్ రాష్ట్ర మహిళా నాయకురాలు బోర్ర సంపూర్ణ జిల్లా కార్యదర్శి మేకల అనిత, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కొంగర జగన్, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆథవాలే రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవి,కార్యదర్శి స్నేహాలత,జన నిర్ణయం ఎడిటర్ దామెర రాజేందర్,మరుపట్ల శంకర్,స్టాఫ్ రిపోర్టర్స్, కేయూ జాక్ చైర్మన్ డాక్టర్ మంద వీరస్వామి,టీజీవీపీ రాష్ట్ర కార్యదర్శి మేడ రంజిత్ కుమార్, బియస్ఎఫ్ కేయు ఇంచార్జి కాడపాక రాజేందర్, న్యాయవాది కలకొటి మహేందర్,రాష్ట్ర నాయకులు సిలువేరు సామాజిక కార్యకర్త గడపురం మహేందర్,జిల్లా అద్యక్షులు మాదాసి సురేష్,పులి నవీన్ కుమార్, నరసింహారావు, డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్,సుందర్ తదితరులు పాల్గోన్నారు.

# మూసి బాధితులకు అండగా బిజెపి చేపట్టిన మహా ధర్నా





**-పేదల ఇండ్ల కూల్చివేతలను అడ్డుకుంటాం**
**-ప్రజల ఆస్తులను పరిరక్షిస్తాం**
**-రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్**

శేరిలింగంపల్లి అక్టోబర్ 25,ప్రజా స్వేచ్ఛ
భారతీయ జనతా పార్టీ రథసారథులు గంగాపురం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మూసి బాధితులకు అండగా భారతీయ జనతా పార్టీ ఉంటుంది అని తెలుపుతూ, ధర్నా చౌక్ ఇంద్ర పార్క్ వద్ద మహా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి రవి కుమార్



యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమానికి డివిజన్ల వారీగా పెద్ద ఎత్తున బయలుదేరుతూ, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మల్చడానికి ఎన్నెన్నో నాటకాలు ఆడుతూ ఇచ్చిన హామీలను అమలు చేయలేని దౌర్భాగ్య స్థితిలో ఉండి హైడ్రా పేరుతో ఐడ్రామాలు చేస్తూ పేదల ఇండ్లను కూలుస్తూ వారు కన్న కలలను కాల రాస్తున్నారని ఈ ప్రభుత్వం పేదోళ్ల ప్రభుత్వం కాదని- పెద్దోల్ల ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ కనుసైగల్లో పనిచేసే ప్రభుత్వాన్ని మండిపడుతూ పేదవారి కోసం భారతీయ జనతా పార్టీ తరఫున కొట్లాడడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలుపుతూ రేపు రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల విషయంలో చుక్కలు చూపిస్తుందని రవి కుమార్ యాదవ్ ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు, ఎల్లేష్, రమేష్, వసంత్ యాదవ్ ,రాధాకృష్ణ యాదవ్, మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతాం

**-గౌలిదొడ్డి లో రూ.49.55 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు**
**-పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**
**-పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**



ప్రజా స్వేచ్ఛ
శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గౌలిదొడ్డి లో రూ.49.55 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్దంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌనిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నిర్ణీత సమయంలో సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులకు ఆదేశించారు. డివిజన్ పరిధిలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు. గచ్చిబౌలి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి, సీనియర్ నాయకులు భిక్షపతి, ప్రసాద్,



సునీల్, ముర్గ ప్రసాద్, శ్రీను, రాజు,గోవింద, యాదయ్య ,వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్,స్థానిక నేతలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ని కలిసిన ప్రజలు, అభిమానులు, సంక్షేమ సంఘాల నాయకులు...





కుత్బుల్లాపూర్ అక్టోబర్ 25,ప్రజా స్వేచ్ఛ
పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు, సంక్షేమ సంఘాల నాయకులు కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ని కలిసి పలు శుభకార్యాలకు ఆహ్వానించారు. అలాగే సంక్షేమ సంఘాల నాయకులు తమ కాలనీలలో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద ఫోన్ ద్వారా అధికారులతో మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, అలాగే మిగిలి వున్న నూతనంగా చేపట్టవలసిన అభివృద్ధి పనులపై వ్యయ ప్రణాళికలను రూపొందించి తొందరగా పనులు ప్రారంభించాలని అధికారులను అదేశించారు.

## గ్యార్మీ షరీఫ్ శుభ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బండి రమేష్



కూకట్ పల్లి అక్టోబర్ 25,ప్రజా స్వేచ్ఛ
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమీర్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి అల్లాపూర్ డివిజన్ సఫదర్ నగర్ లో నిర్వహించిన గ్యార్మీ షరీఫ్ శుభ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పాల్గొన్నారు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మూడువేల మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము వేణు , మొయిజుద్దీన్, విటల్ రెడ్డి, కనకయ్య, సయ్యద్ ఐజాజ్ , మస్తాన్ రెడ్డి, నజీర్, ఇర్ఫాన్, శివ చౌదరి, సంతోష్ , కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## జిల్లా కలెక్టర్ కృంగిన అలగనూరు జలా సాయాన్ని సందర్శించడం పట్ల సిపిఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం. హర్షం




నంద్యాల అక్టోబర్ 25,ప్రజా స్వేచ్ఛ
మిడుతూరు మండలములో కృంగిన అలుగనూరు జలాశయాన్ని జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజ్ కుమారి గునియా సకాలంలో సందర్శించి పరిశీలించి 34 కోట్లతో మరమ్మతులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం పట్ల సిపిఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం హర్షం వ్యక్తం చేయడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న తెలిపారు. ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ. శ్రీశైలం ప్రాజెక్టు డ్యాం బ్యాక్ వాటర్ అలగనూరు జలాశయము నీటి ద్వారా వేల ఎకరాలకు ఆరితడి పంటలకు నీరు అందిస్తున్నదని గత ప్రభుత్వం హయాంలో వాటిని మరమ్మత్తు చేయలేకపోవడంతో జలాశయం కట్ట కృంగిపోవడం జరిగిందని అదేవిధంగా ఉంటే రాబోయే వర్షాకాలంలో మరింత క్రుంగి గ్రామాలే మునిగిపోయే ప్రమాదం ఉందని జిల్లా కలెక్టర్ వెంటనే గుర్తించి రాష్ట్ర ప్రభుత్వానికి కృంగిన కట్ట మరమ్మత్తులు చేపట్టేందుకు 34 కోట్లు నిధులు మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. జిల్లాలో అవుకు రిజర్వాయర్. కరకట్ట కూడా అదే పరిస్థితిలో ఉందని మిగిలిన జలాశయాలను జిల్లా కలెక్టర్ సందర్శించి వాటిపై కూడా దృష్టి పెట్టాలని సిపిఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కూడా నంద్యాల జిల్లాలో ఉన్న ప్రాజెక్టులు జలాశయాలను సందర్శించి ఆయా ప్రాంతాల్లో ఉన్న ఇబ్బందులను గుర్తించి జిల్లా కలెక్టర్ గారికి నివేదిక ఇచ్చేందుకు సన్నద్ధమవుతుందని పై నాయకులు అన్నారు.

# బిజినెస్

## ఫోక్స్‌వ్యాగన్ వర్ట్యూస్ స్పందన భేష్




జర్మనీకి చెందిన కార్ల తయారీ సంస్థ ఫోక్స్‌వ్యాగన్‌కి చెందిన వర్ట్యూస్‌కు కొనుగోలుదారుల నుంచి విశేష స్పందన లభించింది. దేశీయ మార్కెట్లోకి విడుదల చేసిన రెండేండ్లలోనే 50 వేల యూనిట్లు అమ్ముడయ్యాయి. సరాసరిగా ఒక్కరోజు 60 యూనిట్ల వర్ట్యూస్ కారు అమ్ముడైందని ఫోక్స్‌వ్యాగన్ ప్యాసింజర్ కార్స్ ఇండియా బ్రాండ్ డైరెక్టర్ ఆశిష్ గుప్తా తెలిపారు.ఈ ఏడాదిలో 17 వేల కార్లు అమ్ముడయ్యాయి. వర్ట్యూస్ జీటీ లైన్, వర్టస్ జీటీ ప్లస్ స్పోర్ట్ మాడళ్లను దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది. ప్రీమియం సెడాన్ విభాగంలో అత్యధికంగా అమ్ముడవుతున్నది వర్ట్యూస్ అని ఆయన చెప్పారు. ప్రస్తుతేడాది రెండో త్రైమాసికం ముగిసేనాటికి వర్ట్యూస్, టైగూన్ లక్ష వాహనాలు అమ్ముడయ్యాయి.

## బీవోబీ లాభం 5,238 కోట్లు




ప్రభుత్వరంగ సంస్థ బ్యాంక్ ఆఫ్ బరోడా(బీవోబీ) అంచనాలకుమించి రాణించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను బ్యాంక్ రూ.5,238 కోట్ల నికర లాభాన్ని గడించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.4,253 కోట్ల లాభంతో పోలిస్తే 23 శాతం వృద్ధిని నమోదు చేసుకున్నది.సమీక్షకాలంలో బ్యాంక్ ఆదాయం రూ.32,033 కోట్ల నుంచి రూ.35,445 కోట్లకు ఎగబాకినట్లు బీఎస్ఈకి సమాచారం అందించింది. దీంట్లో వడ్డీల మీదనే రూ.30,263 కోట్లు సమకూరింది. క్రితం ఏడాది 3.32 శాతంగా ఉన్న బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ ఈసారికిగాను 2.50 శాతానికి తగ్గిందని, అలాగే నికర నిరర్థక ఆస్తులు లేదా మొండి బకాయిలు 0.76 శాతం నుంచి 0.60 శాతానికి దిగాయి. క్యాపిటల్ అడెక్వసీ రేషియో 16.26 శాతానికి పెరిగింది.

## వరుసగా రెండో నెలలోనూ భారీగా

# పెరిగిన బీఎస్ఎన్ఎల్ సబ్‌స్క్రైబర్లు..

**-జియో ఎయిర్ టెల్‌లకు తప్పని డిక్లైన్**

సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత గత జూలైలో ప్రముఖ ప్రైవేట్ టెలికం కంపెనీలు ప్రీపెయిడ్, పోస్ట్ పెయిడ్ రీచార్జీలు దాదాపు 25 శాతం పెంచేశాయి. దీంతో ప్రైవేట్ మొబైల్ ఫోన్ల యూజర్లు. సదరు ప్రైవేట్ టెలికం కంపెనీలకు రాంరాం చెప్పి ప్రభుత్వ రంగ టెలికం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్)కు కలిసి వచ్చింది. భారీగా ప్రీ పెయిడ్ చార్జీలు పెంచిన ప్రైవేట్ టెలికం సంస్థలు ప్రతి నెలా సబ్ స్క్రైబర్లను భారీగా కోల్పోతుండగా, బీఎస్ఎన్ఎల్ మాత్రం న్యూ సబ్ స్క్రైబర్లను చేర్చుకోవడంలో ముందు వరుసలో నిలిచింది.జూలైలో మార్కెట్ వాటాలో 7.59 శాతం



సబ్ స్క్రైబర్లను పెంచుకున్న బీఎస్ఎన్ఎల్, గత ఆగస్టు నెలలో 7.84 శాతం వాటా పెంచుకోవడం గమనార్హం. ఆగస్టులో బీఎస్ఎన్ఎల్ ఎంచుకున్న సబ్ స్క్రైబర్ల సంఖ్య 25 లక్షలు పెరిగితే, అంతకుముందు జూలైలో 29.4 లక్షల మంది సబ్ స్క్రైబర్లు జత కలిశారని టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) తెలిపింది. ట్రాయ్ గణాంకాల ప్రకారం దేశంలోనే అతిపెద్ద టెలికం సంస్థ రిలయన్స్ గత ఆగస్టు నెలలో 40 లక్షలు, భారతీ ఎయిర్ టెల్ 24 లక్షలు, వొడాఫోన్ ఐడియా 18.7 లక్షల యూజర్లను కోల్పోయాయి. అంతకు ముందు జూలైలో రిలయన్స్ జియో 7,58,463 మంది సబ్ స్క్రైబర్లు, భారతీ ఎయిర్ టెల్ 16,94,300 మంది, వొడాఫోన్ ఐడియా 14,13,910 మంది సబ్ స్క్రైబర్లను కోల్పోయింది. మూడు ప్రైవేట్ టెలికం కంపెనీలు ఆగస్టు నెలలో 83 లక్షలు, జూలైలో 38.6 లక్షల సబ్ స్క్రైబర్లను కోల్పోయాయి.

## ఆపిల్‌కు ఇండోనేషియా షాక్..
## ఐ-ఫోన్ 16 ఫోన్ల విక్రయంపై నిషేధం.. కారణమిదేనా..?!

ఆపిల్ ఐ-ఫోన్ అంటే ప్రతి ఒక్కరికీ క్రేజీ.. కానీ ఇండోనేషియా మాత్రం ఆపిల్ ఐ-ఫోన్లను నిషేధించింది. గత నెలలో గ్లోబల్ మార్కెట్లో ఆవిష్కరించిన ఐ-ఫోన్ 16 సిరీస్ ఫోన్లు ఇండోనేషియా సరిహద్దుల్లోపల కనిపిస్తే చట్ట విరుద్ధం అని ఆ దేశ పరిశ్రమలశాఖ మంత్రి అగస్ గుమీవాంగ్ కర్టాసాస్మిత ప్రకటించారు. విదేశాల నుంచి ఐ-ఫోన్ 16 ఫోన్లు కొనుగోలు చేయొద్దని యూజర్లను హెచ్చరించారు. ఇండోనేషియాలో పెట్టుబడులు పెడతామని ఇచ్చిన హామీలను ఆపిల్ నిలబెట్టుకోనందు వల్లే ఆపిల్ ఐ-ఫోన్ 16 ఫోన్లపై నిషేధం విధించినట్లు తెలుస్తోంది. ఇండోనేషియాలో 95 మిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడతామని ఆపిల్ హామీ ఇచ్చింది. కానీ ఆచరణలో 14.75 మిలియన్ డాలర్లకు మాత్రమే పరిమితమైంది.ఈ పరిస్థితుల్లో



ఆపిల్ ఐ-ఫోన్ 16 ఫోన్ల విక్రయాలకు తమ శాఖ లైసెన్సులు ఇవ్వలేదని పరిశ్రమలశాఖ మంత్రి అగస్ గుమీవాంగ్ కర్టాసాస్మిత ప్రకటించారు. అయితే విదేశీ పర్యాటకులకు మినహాయింపు ఇచ్చినట్లు ప్రభుత్వం ప్రకటించినా, ఇప్పటికే ఇండోనేషియాలో పర్యటిస్తున్న విదేశీ పర్యాటకులు, పర్యటించనున్న వారు ఆందోళనతో గందరగోళానికి గురవుతున్నారు ఐ-ఫోన్ 16 ఫోన్ మీద 'ఇంటర్నేషనల్ మొబైల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ (ఐఎంఈఐ) సర్టిఫికెట్' వినియోగించనందు వల్లే వాటిని నిషేధించినట్లు కర్టాసాస్మిత చెప్పారు. 'మీరు దేశంలో ఐ-ఫోన్ 16 ఫోన్ వాడుతున్నట్లయితే అది చట్ట విరుద్ధం అని ఆయన స్పష్టం చేశారు. చట్ట విరుద్ధంగా ఐ-ఫోన్ 16 ఫోన్లను వాడుతున్న వారి సమాచారాన్ని ప్రభుత్వానికి తెలియజేయాలని ప్రజలను కోరారు.

# 156 పరుగులకే భారత్ ఆలౌట్!

# స్పోర్ట్స్


**బెంగళూరు టెస్టులో తడబడిన రోహిత్ సేన**

టీమిండియా ఆటతీరు మారలేదు. న్యూజిలాండ్‌తో బెంగళూరు టెస్టులో తడబడిన రోహిత్ సేన.. పూణే టెస్టులోనూ పేలవ ఆట తీరును ప్రదర్శించింది. పూణే తొలి ఇన్నింగ్స్‌లో 156 పరుగులకే ఆలౌట్ అయ్యింది. స్పిన్‌కు అనుకూలిస్తున్న పిచ్‌పై కివీస్ స్పిన్నర్ మిచెల్ శాంట్నర్.. భారత బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. ఏడు వికెట్లతో చెలరేగి.. ఇండియన్ బ్యాటింగ్ లైనప్‌ను దెబ్బకొట్టాడు. రవీంద్ర జడేజా (38) టాప్ స్కోరర్. న్యూజిలాండ్ 103 పరుగుల తొలి ఇన్నింగ్స్ లీడ్ సాధించింది. కివీస్ తొలి ఇన్నింగ్స్‌లో 259 పరుగులు చేసింది. 16/1 స్కోరుతో రెండో రోజు ఆటను ప్రారంభించిన భారత్ తొలి సెషన్‌లోనే ఆరు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. లంచ్ అనంతరం కూడా పరిస్థితి మారలేదు. స్వల్ప వ్యవధిలోనే మిగిలిన వికెట్లను కోల్పోయింది. రవీంద్ర జడేజా (38), యశస్వి జైస్వాల్ (30), శుభ్‌మన్ గిల్ (30) మాత్రమే ఫర్వాలేదనిపించారు. చివర్లో వాషింగ్టన్ సుందర్ (18




నాటౌట్) దూకుడుగా ఆడాడు. ఒకే ఓవర్‌లో రెండు ఫోర్లు, ఓ సిక్స్ కొట్టడంతో భారత్ స్కోరు 150 దాటేసింది. లేదంటే పరిస్థితి మరింత దారుణంగా ఉండేది.మిచెల్ శాంట్నర్ (7/53), గ్లెన్ ఫిలిప్స్ (2/26) స్పిన్ దెబ్బకు భారత్ విలవిల్లాడింది. రోహిత్ శర్మ (0), జస్ప్రీత్ బుమ్రా (0) డకౌట్ అయ్యారు. విరాట్ కోహ్లీ (1), రిషబ్ పంత్ (18), సర్ఫరాజ్ ఖాన్ (11), ఆర్ అశ్విన్ (4), ఆకాశ్ దీప్ (6) ఎక్కువ పరుగులు చేయలేకపోయారు. ప్రస్తుతం న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్ ఆడుతోంది. ఓపెనర్లు దూకుడుగా ఆడేందుకు ప్రయత్నిస్తున్నారు. కివీస్ ప్రస్తుతం 132 లీడ్‌లో ఉంది.

## ఎవరైనా సాయం చేయండి..
## శిఖర్ ధావన్ పోస్ట్ వైరల్!




టీమిండియా మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్‌గా ఉంటాడో ప్రత్యేకంగా చెప్పాల్సిన అసవరం లేదు. కరోనా మహమ్మారి సమయంలో అయితే.. భార్య, పిల్లలతో కలిసి రచ్చరచ్చ చేశాడు. ఇటీవల అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన గబ్బర్.. నెట్టింట పోస్టులు పెడుతూ అభిమానులతో టచ్‌లోనే ఉన్నాడు. తాజాగా 'లడ్డూ బాబా' వీడియోతో ధావన్ ఆకట్టుకున్నాడు. అయితే గబ్బర్ చేసిన ఓ పోస్టు అభిమానుల అటెన్షన్‌కు గురిచేస్తోంది. 'నాకు నిద్ర పట్టడం లేదు. ఎవరైనా సాయం చేయండి' అంటూ గురువారం రాత్రి 10.30 గంటలకు శిఖర్ ధావన్ తన ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టాడు. ఈ పోస్ట్ వైరల్ కాగా.. అభిమానులను ఆందోళనకు గురిచేసింది. ధావన్‌కు ఏమైందంటూ అభిమానులు పెద్ద ఎత్తున స్పందించారు. 'మీకు ఏమైంది సర్. ఏం జరిగినా ధైర్యాన్ని కోల్పోవద్దు. పోరాడుతూనే ఉండాలి' అని ఒకరు కామెంట్ చేయగా.. 'నీకేం కాదు ధావన్, నువ్వొక ఛాంపియన్‌వి' అని మరొకరు కామెంట్ చేశారు. 'మంచి నిద్ర కోసం యోగా చెయ్యి', 'త్వరలోనే మీకు కష్టకాలం తీరిపోతుందని భావిస్తున్నా', 'మీకు కష్టాలను సన్నిహితులతో పంచుకోండి' అంటూ కొందరు సలహాలు ఇస్తున్నారు. 2021లో అయేషా ముఖర్జీతో గబ్బర్ విడిపోయిన విషయం తెలిసిందే.ఇటీవలే అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు దేశవాళీ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన శిఖర్ ధావన్ అందరిని ఆశ్చర్యపరిచాడు. ఓ సమయంలో టీమిండియా ఓపెనర్‌గా ధనాధన్ మెరుపులు మెరిపించాడు. కెరీర్‌లో భారత్ తరపున 34 టెస్టులు, 167 వన్డేలు, 68 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. టెస్టుల్లో 2315, వన్డేల్లో 6793, టీ20ల్లో 1759 పరుగులు చేశాడు. టెస్టుల్లో 7, వన్డేల్లో 17 సెంచరీలు బాదాడు. ఐపీఎల్‌లోనూ గబ్బర్ రాణించాడు. హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, పంజాబ్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్‌లో 222 మ్యాచ్‌లు ఆడి 6769 పరుగులు చేశాడు. ఇందులో 2 శతకాలు, 51 అర్ధ శతకాలు ఉన్నాయి

## న్యూజిలాండ్ మహిళలతో వన్డే సిరీస్‌లో భారత్ బోణీ

న్యూజిలాండ్ మహిళలతో వన్డే సిరీస్‌లో భారత్ బోణీ కొట్టింది. గురువారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన తొలి వన్డేలో 59 పరుగుల తేడాతో విజయం సాధించింది. మోస్తరు లక్ష్యంతో బరిలోకి దిగిన కివీస్ 40.4 ఓవర్లలో 168 పరుగులకే ఆలౌటైంది. ఎడమచేతి వాటం స్పిన్నర్ రాధ యాదవ్ (3/35), అరంగేట్ర పేసర్ సైమా ఠాకోర్ (2/26) సత్తాచాటారు. దీప్తి శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు దక్కింది. రెండో వన్డే అహ్మదాబాద్‌లోనే ఆదివారం జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 44.3 ఓవర్లలో 227 పరుగులకు ఆలౌట్ అయింది. తేజల్ హసబ్నిస్ (42బీ 64 బంతుల్లో 3ఐ4), దీప్తి శర్మ (41బీ 51 బంతుల్లో 2ఐ4, 1ఐ6), యాస్తిక భాటియా (37బీ 43 బంతుల్లో 5ఐ4), జెమీమా రోడ్రిగ్స్ (35బీ 36 బంతుల్లో 1ఐ4),




షెఫాలి వర్మ (33బీ 22 బంతుల్లో 5ఐ4, 1ఐ6) రాణించారు. కెప్టెన్ స్మృతి మంధాన (5), దయాళన్ హేమలత (3) విఫలమయ్యారు. కివీస్ బౌలర్లలో అమేలియా కెర్ (4/42), జెస్ కెర్ (3/49) కట్టడి చేశారు. ఛేదనలో న్యూజిలాండ్‌కు ఆరంభం దక్కలేదు. ఓపెనర్ సుజీ బేట్స్ (1) త్వరగానే పెవిలియన్ చేరింది. ఈ సమయంలో జార్జియా ప్లిమ్మర్ (25), లారెన్ డౌన్ (26) జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. దీప్తి శర్మ, రాధ యాదవ్‌లు వీరిని పెవిలియన్ చేర్చారు. సోఫీ డివైన్ (2) విఫలమైంది. బ్రూక్ హాలిడే (39), మ్యాడీ గ్రీన్ (31), అమేలియా కెర్ (25 నాటౌట్) పరుగులు చేసినా మిగతావారి నుంచి సహకారం లేకపోయింది. భారత బౌలర్లలో రాధ యాదవ్ (3/35), సైమా ఠాకోర్ (2/26) రాణించారు.

# త్వరలో అంగన్వాడి విద్యార్థులకు యూనిఫాంలు

ప్రజా స్వేచ్ఛహైదరాబాద్:అక్టోబర్ 25

తెలంగాణ రాష్ట్రంలోని అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ చదువుకుంటున్న చిన్నారులకు యూనిఫామ్ అందించాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది, ఒక్కొక్క చిన్నారికి రెండు జతల యూనిఫామ్ ఇవ్వాలని ప్రణాళిక సిద్ధం చేసింది, ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్య సించే విద్యార్థులకు యూనిఫాం అందిస్తున్న రాష్ట్ర సర్కార్ తాజాగా అంగన్వాడీ కేంద్రాల్లో చదువుకుంటున్న చిన్నారులకు సైతం ఇవ్వాలని నిర్ణయించింది. త్వరలోనే యూనిఫాం పంపిణీకి అధికారులు సిద్ధం చేస్తున్నారు.జిల్లా వ్యాప్తంగా మొదటి విడతలో 823 అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న 7,482 మంది చిన్నారులను అధికారులు గుర్తించారు. వీరిలో 3,778 మంది బాలురు, 3,855 మంది బాలికలు ఉన్నారు.మలి


తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

విడతలో అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న చిన్నారులం దరికీ ప్రభుత్వం యూనిఫాం అందజేయనుంది. త్వరలోనే యూనిఫాం దుస్తుల్లో చిన్నారులు సందడి చేయనున్నారు. యూనిఫాంలోనే అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు కూడా కనిపించనున్నారు. ఇందుకు అవసరమైన వస్త్రాన్ని ప్రభుత్వం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థకు పంపించింది.దస్త్రాన్ని మహిళా సంఘాల సభ్యులు కుడుతున్నారు.మరికొద్ది రోజులోనే సీఎం రేవంత్ రెడ్డి.మంత్రుల నేతృత్వంలో లాంఛనంగా యూనిఫాం పంపిణీ ప్రక్రియ ప్రారంభం కానుంది.

# ఇకనుండి డేట్ అఫ్ బర్త్ ప్రూఫ్ ఆధార్ కార్డు కాదు

-సుప్రీంకోర్టు

ప్రజా స్వేచ్ఛ హైదరాబాద్:అక్టోబర్ 25

ఒక వ్యక్తి వయస్సు నిర్ధార ణకు స్కూల్ సర్టిఫికెట్ ను ప్రామాణికంగా తీసుకోవాలని, సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆధార్ కార్డు ఆధారంగా నిర్ణయానికి రాకూడదని పేర్కొంది,పదవతరగతి ధ్రువీకరణ పత్రాలను మాత్రమే ప్రామాణికంగా తీసుకో వాలని..ఆధార్ కార్డు ఆధారంగా నిర్ణయానికి రాకూడదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది... రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వ్యక్తికి పరిహారం చెల్లించేందుకు ఆధార్ కార్డును ఆమోదించిన పంజాబ్- హర్యానా హైకోర్టు ఆదేశాలను సుప్రీంకోర్టు గురువారం రద్దు చేసింది. జువైనల్ జస్టిస్ పిల్లల సంరక్షణ - రక్షణ చట్టం, 2015లోని సెక్షన్ 94 ప్రకారం స్కూల్ లీవింగ్ సర్టిఫికెట్‌లో పేర్కొన్న పుట్టిన తేదీ నుండి మరణించినవారి


తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

వయస్సును నిర్ణయించాలని న్యాయమూర్తులు సంజయ్ కరోల్,ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. విశిష్ట గుర్తింపు అథారిటీ ఆఫ్ ఇండియా,దాని సర్క్యులర్ నం. 8/2023 ప్రకారం, డిసెంబర్ 20,2018 నాటి ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆఫీస్ మెమోరాండంకు సంబంధించి ఒక ఆధార్‌ను పేర్కొన్నట్లు మేము గుర్తించాం . ఆధార్ కార్డ్ ను వయస్సు నిర్ధారణ పత్రంగా భావించరాదని పేర్కొన్న విషయాన్ని సుప్రీంకోర్టు ధర్మాసనం గుర్తు చేసింది. హక్కుదారు-అప్పీలెంట్ల వాదనను అంగీకరించింది ధర్మాసనం.అతని స్కూల్ లీవింగ్ సర్టిఫికేట్ ఆధారంగా మరణించిన వ్యక్తి వయస్సును లెక్కించిన మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్ (MACT) నిర్ణయాన్ని సమర్థించింది. మృతుడి ఆధార్ కార్డుపై ఆధారపడి హైకోర్టు అతని వయస్సు 47 సంవత్సరా లుగా అంచనా వేసింది.పాఠశాల లీవింగ్ సర్టిఫికేట్ ప్రకారం అతని వయస్సును లెక్కించినట్లయితే,మరణించే సమయానికి అతని వయస్సు 45 సంవత్సరాలు కాబట్టి ఆధార్ కార్డు ఆధారంగా మరణించిన వ్యక్తి వయ స్సును నిర్ణయించడంలో హైకోర్టు పొరపాటు చేసిందని,ఈ సందర్భంగా గుర్తు చేసింది.

# అక్రిడేషన్ ఉంటేనే విలేకరులు అనే భావంతో

## ఉన్న వారికి ఇది కనువిప్పు కావాలి..

ప్రజా స్వేచ్ఛ

ఆర్టికల్ 19 A(1) ప్రకారం ప్రతి ఒక్కరికీ భావ స్వేచ్ఛ ప్రకటన హక్కుంది..

అధికారులలరా..!! పోలీసులారా..!! తోటి విలేకరులారా..!!తెలుసుకొండి.. అక్రిడేషన్ లేకపోతే విలేకరి కానప్పుడు. మరి కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన RNI/MCO పబ్లిషింగ్ సర్టిఫికెట్స్ కి విలువ లేదా..? వారు సంపాదకులు కారా..? అక్రిడేషన్ కన్నా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన RNI Certificate కే విలువ ఎక్కువ. తెలుసుకోండి, కాదని మీరైనా గ్యారంటీ ఇస్తారా..? అక్రిడేషన్ కార్డులు ప్రభుత్వ రాయితీలకు మాత్రమే ఉపయోగ పడుతుంది. అక్రిడేషన్లు బ్రహ్మ పదార్థమైనట్లు, అవి ఉంటేనే జర్నలిస్టులు అనే సంప్రదాయం ఏదైతో ఉందో అది మనిషి యొక్క ప్రాథమిక విధులను భంగం కలిగించడమే అవుతుంది. ప్రభుత్వమైనా, ప్రభుత్వ అధికారులైన, సంస్థలైనా, ఆయా సంస్థల్లో పనిచేసే వారెవరైనా అక్రిడేషన్ లేదని రిపోర్టర్లను/జర్నలిస్టులను అడ్డుకుంటే, అలాంటి వారి పై న్యాయస్థానాల ద్వారా చట్ట పరమైన చర్యలు తీసుకోవచ్చు. ఈ రోజు అక్రిడేషన్ ఉంటేనే నిజమైన రిపోర్టర్ లేకపోతే నకిలీ రిపోర్టర్ అని పోలీసులను, ప్రజలను ప్రక్క తోవ పట్టించి అక్రిడియేషన్స్ లేని తోటి రిపోర్టర్స్ ని కించపరిచే విధంగా మాట్లాడడం Publishing Ac కి విరుద్ధం.. ఇది తెలుసా.. అక్రిడియేషన్స్ ఉన్న విలేకరులారా...అక్రిడియేషన్స్ లేకపోతే రిపోర్టర్స్ కాదని ఎక్కడైనా.. ఏమైనా రూల్ రాసి పెట్టి ఉందా ఉంటే కొంచెం చూపించండి..? INDIAN CONSTITUTION లో FOURTH ESTATE కు ఉన్న నియమ, నిబంధనలు ఎప్పుడైనా చదివారా PRINT MEDIA, ELECTRONIC MEDIA లకు ఆయా జిల్లాల్లోని జిల్లా కలెక్టర్, DPRO లు ప్రభుత్వ నిబంధనలకు లోబడి అక్రిడేషన్లు జారిచేస్తారు. సంస్థలో పని చేసే రిపోర్టర్లందరికి అక్రిడేషన్లు ఇవ్వరు. మరి అక్రిడియేషన్స్ లేని వారందరు రిపోర్టర్స్ కారా..? ఆయా జిల్లా కలెక్టర్లు, DPRO లకు RNI పబ్లిషింగ్


తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

యక్ట్ రూల్స్ వారికి తెలియవు అని మీ అభిప్రాయం. వారికి లేని అభ్యంతరాలు మీకెందుకు..? నకిలీ రిపోర్టర్స్ అని నెత్తి, నోరు కొట్టు కుంటున్నారు. రిపోర్టర్లకి సంస్థ గుర్తింపు కార్డ్ ఉండగా నకిలీ అని ఎలా అంటారు ? రిపోర్టర్లకు వుండవలసింది ఆ సంస్థ జారి చేసిన ఐడి కార్డు. అక్రిడేషన్ కొలమానం కాదు. అది కేవలం ప్రభుత్వ రాయతీలకు మాత్రమే.. మావి పత్రికలు, ఛానెల్స్ కానప్పుడు గవర్నమెంట్ ఎందుకు రిజిస్ట్రేషన్స్ చేస్తున్నారు? వారికి లేని బాధ మీకెందుకు%ో అసలు అక్రిడియేషన్ అంటే ఏంటో, సంస్థ గుర్తింపు కార్డ్ అంటే ఏంటో ముందు తెలుసుకోండి అయా.. ఈ ముఖ్య విషయాలు తెలుసుకోండి ఒక సంస్థ కొన్ని లక్షల పెట్టి ఛానల్ లేదా పత్రిక స్థాపించి,కేంద్ర ప్రభుత్వం చేత పర్మిషన్స్ తీసుకొని, పూర్తి అవగాహనతో ఉన్న రిపోర్టర్స్ ని నియమించుకొని, సంస్థ ఐడి కార్డ్ మరియు లోగో ఇచ్చి న్యూస్ కొరకు పంపిస్తే నకిలీ రిపోర్టర్స్ అని ఎలా చెప్పగలరు..?గమనించండి ఒక ఛానల్ లో ఒక జిల్లాలో 100 మంది రిపోర్టర్లు పనిచేస్తారు. అయితే ఆయా జిల్లాల కలెక్టర్లు, DPRO లు ప్రభుత్వ నియమ, నిబంధనలకు లోబడి కొందరికి మాత్రమే అక్రెడిటషన్ కార్డులను మంజూరు చేస్తారు. ఆలాంటప్పుడు మిగిలిన వారు రిపోర్టర్స్ కాదా, వారందరు నకిలీలా%ో ముఖ్యంగా చెప్పవల్సింది ఏంటి అంటే "అక్రిడేషన్ ఎప్పటికీ జర్నలిస్టుకు ప్రామాణికం కాదు". అతను రాసే వార్తలే ప్రామాణికం, వార్తలో సత్తా ఉండాలి.. ఇక మీ కలానికి/కెమెరాకి పదును పెట్టండకత్తిలా మార్చండి జర్నలిజం అంటే మక్కువ ఉన్నవారికి, జర్నలిజంలోకి రావాలనుకునే వారికి.. అక్రిడేషన్ కార్డు జీవితం కాదు, జాబ్ కార్డ్ కాదు మీరు రాబట్టిన సమాచారాన్ని, నిజాన్ని నిర్భయంగా ప్రజల ముందు పెట్టే ప్రతి ఒక్కడు జర్నలిస్టే.. అక్రిడేషన్ కార్డు ద్వారా సమావేశాలకి వెళితేనే మీకు సమాచారం అందుతుందా.. లేకపోతే మీకు అందదా.. అక్రిడేషన్ లేదు అని అవమానించిన వారికి.. ప్రతి జర్నలిస్టు ఆదిశక్తి లా ఉగ్రరూపం దాల్చి మీ జర్నలిజాన్ని చూపించండి.. జై జర్నలిజం.. జై జై జర్నలిజం. దేశం కోసం సామాన్య ప్రజల కోసం పనిచేసే జర్నలిజం రావాలి ధన్యవాదాలు మిత్రులారా

# తల్లాడ మండల విద్యుత్ ఆఫీసర్ల నిర్లక్ష్యం

ప్రజా స్వేచ్ఛ /ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం తల్లాడ



అన్నారు గూడెం గ్రామంలో సాయంత్రం ఐదు గంటల నుండి తెల్లవారుజామున 5:00 వరకు దాదాపుగా 10 15 సార్లు కరెంటు పోతుందనీ,ఈ విషయమై ఏఈ కి తెలియజేశాం.కానీ ఇలాంటి మార్పు లేదు ప్రతిరోజు ఇదే తంతు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాక ఏదైతే 200 యూనిట్లు ఫ్రీ కరెంట్ ఇచ్చిందో, దాని బదనాం చేయాలని కొంతమంది అధికారులు చూస్తున్నారు. ఇది కరెక్ట్ అయిన పద్ధతి కాదు, ఈ విషయంపై సంబంధిత జిల్లా ఎపి దృష్టి కూడా తీసుకెళ్తాం.ఏదోలే అని ఊరుకుంటామని అనుకోకండి. గ్రామంలో జ్వరాల బారిన పదినవారు చాలామంది ఉన్నారు. వారికి ఆరోగ్యానికి గాలి అవసరం, ఎన్నిసార్లు కరెంటు పోతే సహించేది లేదు. వారందరినీ తీసుకుని పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని గ్రామ ప్రజలు కరెంటు అధికారులు హెచ్చరించారు.

# రక్తం మోడిన రహదారి





చిన్నచింతకుంట, అక్టోబర్ 25 జనవరి ప్రజా స్వేచ్ఛ

మండల పరిధిలోని ఎదలాపురం గ్రామ శివారులో ఓ వ్యక్తి నిర్లక్ష్యంగా స్కూటీ నడుపుతూ కిందపడి తలకు తీవ్ర గాయమైన సంఘటన శుక్రవారం రోజున చోటుచేసుకుంది .పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వడ్డే పెద్ద అంజన్న వయసు 58 సంవత్సరాలు , రాంపూర్ గ్రామ నివాసి తేదీ 24 .10.2024 రోజు సాయంత్రం ఆరున్నర గంటలకు అమ్మాపూర్ గ్రామం నుండి తన స్వగ్రామమైన రాంపూర్ కు వెళ్తుండగాబీ మార్గమధ్యలో ఎదులాపూర్ గ్రామం దగ్గర తను నడుపుతున్న స్కూటీ నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా నడుపుతూ తనకు తానుగా కింద పడటం వలన తలకు గాయాలైనవి. వెంటనే చికిత్స నిమిత్తం మహబూబ్నగర్ ఆసుపత్రికి అక్కడ నుండి నిమ్స్ ఆసుపత్రికి చేర్పించగా తలకు తగిలిన గాయాల నుండి కోలుకోలేక చికిత్స పొందుతూ చనిపోయినాడు. మృతుని కుమారుడైన వడ్డే గణేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించి శవం వారి రక్త బంధువులకు అప్పగించి దర్యాప్తు చేపట్టినట్లు ఆర్ శేఖర్ ఎస్ఐ తెలిపారు.

# ఘనంగా వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కేసి గుప్తా వర్ధంతి.




నేరేడుచర్ల ప్రజా స్వేచ్ఛ

వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రసేన గుప్త వర్ధంతి వేడుకలను శుక్రవారం నేరేడుచర్ల వాసవీ మరియు వాసవి వనితా క్లబ్బు ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగ్ లో కే.సి గుప్తా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ జోన్ చైర్మన్లు కొత్తా లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత లు మాట్లాడుతూ అచంచలమైన ఆత్మవిశ్వాసం, సేవా భావంతో కేసీ గుప్తా స్థాపించిన వాసవి క్లబ్ లు నేడు ప్రపంచ నలుమూలల విస్తరించి నిరుపేదలకు కోట్లాది రూపాయల సేవా కార్యక్రమాలు చేపడుతున్నాయని వారు అన్నారు. కేసి గుప్తాను ఆదర్శంగా తీసుకొని సేవలు మరింత విస్తరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వనితా క్లబ్ అధ్యక్షురాలు గెల్లి లక్ష్మీ ప్రసన్న, వాసవి మరియు వనితా క్లబ్ ల ప్రధాన కార్యదర్శులు జూలూరు అశోక్, చెరుకు కవిత కోశాధికారులు తాళ్లూరి శ్రీనివాస్, గరిణె జ్యోతి , మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాస్, ఊటుకూరు నటరాజ్, గరిణె ప్రసాద్, పివిటి ,తడకమళ్ళ పరమేశం, చెరుకు రాము, ఉప్పల పుల్లయ్య చెక్కా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492